17వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
బుధవారం 6 మార్చి 2024 : పేజీలు 9

# బీసీలకు అన్యాయం చేస్తే తరిమికొడతాం...

▶▶ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలోని ప్రతి పార్టీ బీసీలకు 9 టికెట్లు ఇవ్వాలి ▶▶ కేంద్రం బిసి వ్యతిరేక వైఖరి మార్చుకోవాలి ▶▶ రూ. 45. 50 లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్‌లో బీసీలకు 2వేల కోట్లు కేటాయించడం సిగ్గుచేటు ▶▶ 50 శాతం ఉన్న బీసీలకు కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ లేదు ▶▶ బీసీ బిల్లు పార్లమెంటులో పెట్టకపోతే చరిత్ర క్షమించదు ▶▶ 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలి, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలి ▶▶ త్వరలో ఢిల్లీలో పెద్ద ఎత్తున సమావేశం నిర్వహిస్తాం ▶▶ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీలకు అన్యాయం చేస్తే తరిమికొడతామని, ప్రతి పార్టీ బీసీలకు 9 పార్లమెంటు స్థానాలు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృాఎష్ణయ్య డిమాండ్ చేశారు. ప్రతి ఎన్నికల్లో బీసీలను దగా చేసి బిచ్చగాళ్ళుగా మారుస్తున్నారని మండిపడ్డారు. మా వాటా మాకు ఇవ్వకుంటే దేశంలో తిరుగుబాటు తప్పదని రాజకీయ పార్టీలను హెచ్చరించారు. మిగతా 2లో

# కబ్జాదారుల నుండి సున్నం చెరువును కాపాడండి

▶▶ చెరువు కబ్జా జరుగుతున్నా చోద్యం చూస్తూ ప్రేక్షక పాత్ర పోషించిన ఇరిగేషన్, రెవెన్యూ, జిహెచ్ఎంసి అధికారులు ▶▶ కలెక్టర్, ఇరిగేషన్ సీఈ, సైబరాబాద్ సీపీలకు ఫిర్యాదు చేస్తా : ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : సున్నం చెరువు కబ్జాకోరల్లో చిక్కి కుంచించుకు పోతుందని, కబ్జాదారులపై చర్యలు తీసుకుని చెరువును పరిరక్షించాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ డిమాండ్ చేశారు. మిగతా 2లో



## ప్రజలకు సౌకర్యాల కల్పనలో నేను ఎల్లప్పుడూ ముందుంటా : ఎమ్మెల్యే తలసాని



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కల్పించడంలో తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం పిజి రోడ్డులోని డిమ్మీ పాన్ షాప్ నుండి జవహర్ నగర్ వరకు 32 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న విడిసిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయల ఖర్చుతో పిజి రోడ్డులో అనేక అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బేగంపేట కార్పొరేటర్ టి.మహేశ్వరి, బిఆర్ఎస్ నాయకులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీహరి, కిషోర్, ప్రవీణ్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు సహకరించాలి




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు పారదర్శకంగా, సజావుగా జరిగేలా పొలిటికల్ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ కోరారు. మంగళవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... త్వరలో భారత ఎన్నికల సంఘం పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉందన్నారు. ఎన్నికలు నిర్వహించడానికి అన్ని విధాల సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ.వి.ఎం లు, వీవీప్యాట్ ల ఫస్ట్ లెవల్ చెకప్ పూర్తయిందని,16 ఈ.వి.ఎం డెమాన్ స్ట్రేషన్ కేంద్రాల ద్వారా ఓటు హక్కు వినియోగం పై అవగాహన

### జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

కల్పిస్తున్నట్లు జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంతో పాటు 15 నియోజకవర్గాల అసెంబ్లీ సెగ్మెంట్ లలో ఆర్ ఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేసి, ఈ వి ఎమ్ లపై ఓటు వేయడం పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ఎన్నికల కమిషన్ నిబంధనల నియమావళి అనుసరించడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 8వ తేదీన తుది ఓటరు జాబితాను ప్రచురించడం జరిగిందని, తుది ఓటరు జాబితా మేరకు జిల్లాలో 45,70,138 మంది ఓటర్లు ఉన్నారని, అందులో 23,30,574 మంది పురుష ఓటర్లు, 22,39,240 మహిళా ఓటర్లు, థర్డ్ జండర్ 324 మంది ఉన్నారని వివరించారు. మిగతా 2లో

# కబ్జాదారుల నుండి సున్నం చెరువును కాపాడండి





**మొదటిపేజీ తరువాయి...** మంగళవారం రెవెన్యూ, ఇరిగేషన్, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఎమ్మెల్యే శేరిలింగంపల్లి మండలం మాదాపూర్ లోని సున్నం చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుమారు 26 ఎకరాలల్లో విస్తరించి ఉన్న సున్నం చెరువు గత కొంతకాలంగా క్రమంగా కబ్జాలకు గురవుతుందని, ఇప్పటికే పలువురు చెరువు స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు సాగించగా, మరికొందరు చెరువు ఎఫ్టీఎల్ లో కబ్జాల్లో ఉన్నారని, వారిని వెంటనే ఖాళీ చేయించాలని అన్నారు.సున్నం చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో జరుగుతున్న నిర్మాణాలను వెంటనే కూల్చి వేయాలని, అ ,ది కా ం ు ల ు క బ్జా దా ర ు ల క ు కొ వ ు్మ కా య ు డ ం సరికాదని హితవు పలికారు. సున్నం చెరువు కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని పలుమార్లు అధికారులను కోరామని, అయినా ఇప్పటి వారు స్పందించలేదని ఇప్పుడు మరోసారి రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ సీఈ, సైబరాబాద్ సీపీ లకు పిర్యాదు చేయనున్నట్లు ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. భూకబ్జాదారులు తప్పుడు పత్రాలతో కబ్జాలకు పాల్పడుతున్నారని,గత ప్రభుత్వం ఉన్నప్పుడు చెరువులకు ఫెన్సింగ్ లు వేసి రక్షించామని, కొందరు వ్యక్తులు తప్పుడు పత్రాలతో చెరువును కబ్జా చేస్తున్నారని మండిపడ్డారు. భూకబ్జా దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ నరేందర్, ఏఈ లక్ష్మీ నారాయణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ రాజ్ కుమార్, జీహెచ్ఎంసీ అధికారులు డీఈ ఆనంద్, ఏఈ రంజిత్, బీఆర్ ఎస్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, సహదేవ్, సాయి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు సహకరించాలి

**మొదటిపేజీ తరువాయి...** జిల్లాలో మొత్తం 3,986 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. జనవరి 23,2024 నుండి మార్చి 4వ తేదీ వరకు ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా ఫారం 6, 6 ఏ, 7, 8 లు మొత్తం 1,69,255 రాగా, 1,09,072 పరిష్కరించామని అందులో 1,02,294 దరఖాస్తులను ఆమోదించామని, 6,778 తిరస్కరించి నట్లు తెలిపారు. ఆయా వివరాలు పొలిటికల్ పార్టీలకు అందించామని తెలిపారు.

నామినేషన్ చివరి తేదీ కి పది రోజుల ముందు వరకు ఫారం 6 స్వీకరించడం జరుగుతుందని, ఓటరు జాబితాలో తప్పనిసరిగా పేరు ఉంటేనే ఓటు వేయడానికి వీలవుతుందని తెలిపారు. ఎపిక్ కార్డు ఉన్నంత మాత్రాన ఓటు ఉన్నట్లు కాదని అన్నారు. ఓటరు జాబితాలో పేరు ఉందో లేదా పరిశీలన చేసుకోవాలని కమిషనర్ కోరారు. నియోజకవర్గ స్థాయిలో ప్రతి బుధవారం పొలిటికల్ పార్టీల సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుటుంబంలో ఓటర్లందరూ ఒకే పోలింగ్ బూత్ లో ఓటు వేసే విధంగా చర్యలు తీసుకోసుకుంటున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి కమిషనర్ వివరించారు.

ఈ సందర్భంగా పొలిటికల్ పార్టీల ప్రతినిధులు వచ్చిన ఫిర్యాదులను ఆషామాషీగా కాకుండా తప్పని సరిగా క్షేత్రస్థాయిలోవిచారణ చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధుల పలు సందేహాలకు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ నివృాఎత్తి చేశారు. పొలిటికల్ పార్టీ ల ప్రతినిధులు ఎం.ఐ.ఎం పార్టీ ప్రతినిధి, కార్వాన్ శాసన సభ్యులు కౌసర్ మొహియుద్దీన్, బి.ఎస్.పి పార్టీ ప్రతినిధి కల్యాణి నందీష్, బి.జె.పి పార్టీ ప్రతినిధి వి.ఎస్ భరద్వాజ్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి జి.నిరంజన్, బి.ఆర్.ఎస్ పార్టీ ప్రతినిధి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# బీసీలకు అన్యాయం చేస్తే తరిమికొడతాం...

**మొదటిపేజీ తరువాయి...** ఈ మేరకు బషీర్బాగ్లోని దేశోద్ధారక భవనంలో బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు గవ్వల భరత్, సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృాష్ణ , నీల వెంకటేష్ ల అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆర్ కృాఎష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రం బీసీ వ్యతిరేక వైఖరి మార్చుకోవాలని హితవు పలికారు. బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రానున్న లోక్ సభ ఎన్నికల్లో, బీసీలకు అన్యాయం చేస్తే తరిమి కొడతామని తెలిపారు. 1978లోనే బీసీలకు హాస్టల్స్, ఫీజు రియంబర్స్మెంట్, గురుకులాలు ఏర్పాటు చేయాలని అసెంబ్లీపై దండెత్తిన ఘన చరిత్ర బీసీ సంఘానిది అన్నారు. బుద్ధుడు శంకరాచార్యులు, వివేకానంద ,గాంధీ మార్గాలలో రాజ్యాధికారంలో తమ వాటాల కోసం పోరాటాన్ని మొదలు పెట్టామని చెప్పారు. ఇకనుంచి దయలేని దండయాత్రలు దేశంలో జరుగుతాయని చెప్పారు. రూ.45 లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్లో బీసీలకు కేటాయించింది కేవలం 2 వేల కోట్లేనని అన్నారు. దేశంలో అంబానీ, ఆధానీల ఆస్తులు పెరిగితే అభివృాఎద్ధి కాదని... సామాజిక ,ఆర్థిక ,సమానత్వం సాధించిన నాడే, నిజమైన అభివృాఎద్ధి అని గుర్తు చేశారు. ప్రధాని వికసితు భారతం అంటూ.. ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ భారత్ అంటూ ప్రగల్బాలు పలుకుతున్నాడని ఎద్దేవ చేశారు. నినాదాలు కట్టిపెట్టి ఆకలి ,పేదరికం లేని రాజ్యంను పాలకులు ఏర్పాటు చేయాలని అన్నారు. దేశంలో 50 శాతం పైగా ఉన్న బీసీలకు కేంద్రంలో మంత్రిత్వ శాఖ లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. బీసీలు ఐఐటి, ఐఐఎంలలో ఫీజులు కట్టలేక చచ్చిపోతున్నారని, వీటి పై సమగ్ర చర్చ జరగాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు పెట్టాలని బడ్జెట్ ను పూర్తిగా ఖర్చు పెట్టాలని డిమాండ్ చేశారు సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులుగా అగ్రకలాలు ఉండటం వల్లనే బీసీలకు వ్యతిరేకంగా తీర్పులు వస్తున్నాయని తెలిపారు. దేశంలో మా రాజ్యం ఏర్పడితే ప్రతి ఇంటికి 20 లక్షలు ఇస్తామని చెప్పారు. బీసీల హక్కుల సాధనకై సంఘాలన్నీ బీసీల ఐక్య ఉద్యమాలకు కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దేశంలోని కర్ణాటక, యూపీ, కేరళ రాష్ట్రాలలో బీసీ యువజన కమిటీలు వేశామని, త్వరలో ఢిల్లీలో పెద్ద ఎత్తున సమావేశం నిర్వహించి దేశాన్ని స్తంభింప చేస్తామని ఆర్ కృాఎష్ణయ్య స్పష్టం చేశారు. అనంతరం బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు గవ్వల భరత్ కుమార్ మాట్లాడుతూ... స్వాతంత్రం సిద్ధించి 70 ఏళ్లు గడిచినా 56 శాతం ఉన్న బీసీ కులాలకు రిజర్వేషన్లు కల్పించకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో 9 సీట్లు కేటాయించాలని .. దీనికై ఈనెల 10న అతిపెద్ద నిరసన ర్యాలీని బీసీ భవన్ నుండి ఆర్ కృాఎష్ణయ్య నేతృాఎత్వంలో చేపడుతున్నామని వెల్లడించారు. బీసీలు ఆర్ కృాఎష్ణ ఆధ్వర్యంలో రాజకీయ శక్తిగా మారుతారని పేర్కొన్నారు.నీలా వెంకటేష్ మాట్లాడుతూ... దేశంలో బీసీల జనాభా ఎంతో ,చట్టసభల్లో అంతే వాటా ఉండాలని డిమాండ్ చేశారు. బీసీల సమస్యలపై కృా ఎష్ణన్న ఆధ్వర్యంలో 70 సార్లు దేశ ప్రధానులను కలిశామని ,అయినా నేటికీ సమస్యలు పరిష్కారం కాలేదని తెలిపారు. పార్లమెంటులో ఉన్న 92 మంది ఎంపీలు బీసీల కోసం గళం ఇప్పకపోవడం దురదృాఎష్టకరమన్నారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు సుధాకర్, రామకృాఎష్ణ, మల్లేష్, కృాఎష్ణయ్య యాదవ్, పృాఎధ్వి గౌడ్, రాందేవ్ ,నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సైదాబాద్ హనుమాన్ దేవాలయం మీదుగా స్టీల్ బ్రిడ్జి నిర్మాణం ఆపాలంటూ బి.జె.పి. నాయకురాలు మాధవి లతా ధర్నా



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃసైదాబాద్లోని హనుమాన్ దేవాలయం మీదుగా స్టీల్ బ్రిడ్జి నిర్మాణం చేపడుతుండడంతో,అట్టి నిర్మాణాన్ని ఆపివేయాలంటూ మంగళవారం బి.జె.పి. హైదరాబాద్ లోక్సభ అభ్యర్థి కె.మాధవి లతా నిరసన ధర్నా చేపట్టారు. అనంతరంర మాధవి లతా హనుమాన్ భక్తులనుద్దేశించి మాట్లాడుతూ హనుమాన్ దేవాలయం మీదుగా ఏట్టి పరిస్థితుల్లోనే స్టిల్ బ్రిడ్జి నిర్మాణంను చేపట్టరాదని,దీనివల్ల భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని ఆమె ఆందోళనను వ్యక్తం చేశారు. ఇప్పటికైన బల్దియా అధికారులు హనుమాన్ దేవాలయం మీదుగా స్టిల్ బ్రిడ్జి నిర్మాణ పనులను దారిమళ్ళించి, నిర్మాణాన్ని ఆపివేయాలని ఆమె డిమాండ్ చేశారు. స్టీల్ బ్రిడ్జి నిర్మాణం పనులను ఆపివేసేవరకు తాను చేపట్టిన నిరసన ధర్నాను యధావిధిగా కొనసాగిస్తానని ఆమె చెప్పారు. ఈ నిరసన కార్యక్రమంలో బి.జె.పి. పాత బస్తీ నేతలు, కార్యకర్తలు హిందూ సంస్థలు,ధార్మిక, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

## పత్రికా రంగం విలువలు పెంచిన గొప్ప కలం యోధుడు

**నూతన ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన అంబాల నారాయణ గౌడ్**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రకాష్ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన కే శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అంబాల నారాయణ గౌడ్ మాట్లాడుతూ... సుదీర్ఘమైన పత్రిక సంపాదక రంగంలో ఎంతో ఉన్నత విలువలు పాటిస్తూ ,పేదల గొంతుకుగా నిలిచారని కొనియాడారు. నిరంతరం ప్రజల పక్షాన నిలిచి పత్రికా రంగ విలువలను పెంచిన గొప్ప కలం యోధుడు శ్రీనివాస్ రెడ్డి అని అన్నారు. తాను ప్రెస్ అకాడమీకి ఛైర్మన్ కావడం మాలాంటి వారికి ఆనందదాయకమని చెప్పారు. ఈ సందర్భంగా తాను జర్నలిస్టుగా పనిచేసినప్పుడు శ్రీనివాస్ రెడ్డితో తనకు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తన సారథ్యంలో తెలంగాణ ప్రెస్ అకాడమీ కీర్తి నేల నాలుగు దిక్కుల వ్యాప్తి చెందుతుంది అనడంలో సందేహం లేదని అంబాల స్పష్టం చేశారు.

# నాంపల్లి లేబర్ కోర్టు ప్రాంగణంలో ధర్నా చేసిన విద్యుత్ శాఖ కార్మికులు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃకొత్తగూడెం జిల్లా పాల్వంచలోని కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్లో ఉద్వాసనకు గురి అయిన కార్మికులకు న్యాయం చేయాలంటూ మంగళవారం విద్యుత్ శాఖ కార్మికులు నిరసన ధర్నాకు దిగారు. నాంపల్లి లేబర్ కోర్టు ఇచ్చిన తీర్పును పునః సమీక్షించి, కొత్త జడ్జి చేత తగిన విచారణ జరిపించి,తగిన న్యాయం చేయాలని కార్మికులు మంగళవారం నాంపల్లి చంద్రవిహార్లోని లేబర్ కోర్టు ప్రాంగణంలో ప్ల కార్డులు చేతపట్టి నిరసన ధర్నా నిర్వహించారు. అనంతరం కార్మిక నాయకులు ఏం.ఏ.వజీర్,వై.చంద్రశేఖర్,ఎం. జగదీష్, కె. రత్నారావు,రాంమోహన్రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర విద్యుత్ సంస్థ 222 మంది కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించి ఉద్యోగాలు ఇచ్చిరని,అందులో 122 మందికే ఉద్యోగాలు ఇచ్చి,మిగతా వారికి మొండి చేయ్యి చూపారని వారు ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ విషయంలో రాష్ట్ర హైకోర్టు స్పందించి లేబర్ కోర్టుకు కొత్త జడ్జిని నియమించి,ఐడి 36 కేసును పునః పరిశీలించి తగిన న్యాయం చేయాలని వారు కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో పి. కృష్ణ, నాగరాజు,ప్రసా, ఎం.డి. సాధిక్,హైదర్,కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలు బలప్రదర్శనకు సిద్ధమవ్వాలి

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ పిలుపు




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాదిగల ఆత్మ రక్షణ కోసం మాదిగ యువసేనను ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్లో లో మాదిగ యువసేన రాష్ట్ర సదస్సు , రాష్ట్ర కోఆర్డినేటర్ మంచాల యాదగిరి మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ మాట్లాడుతూ.... రానున్న పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్, నాగర్ కర్నూల్, పెద్దపల్లి స్థానాలు మాదిగలకు కేటాయించాలని రాష్ట్రములోని పార్టీలకు పిలువునిచ్చారు. అన్ని రాజకీయ పార్టీలు కేంద్ర ,రాష్ట్ర స్థాయిలో మాదిగల రాజకీయ భవిష్యత్తును విస్మరించాయని వెల్లడించారు. త్వరలో మాదిగ యువసేన కవాతును నగరంలో నిర్వహించి తమ సత్తాను చాటుతామని చెప్పారు. మార్చి 22న వరంగల్, 26న నాగర్ కర్నూల్, 28న పెద్దపల్లి పార్లమెంటు స్థానాలలో మాదిగల బల ప్రదర్శన సభలు కూడ జరిపి తమ బలాన్ని రాజకీయ పార్టీలకు తెలియ చేస్తామని అన్నారు. మాదిగల యువసేన కమిటీలను గ్రామ గ్రామాన బలోపేతం చేసి, మాదిగల రక్షణకు అండగా నిలబడతామని అన్నారు. ఏబిసిడి వర్గీకరణ చేయాలని కోరుతూ... పోరాటాలు తమవి అయితే, ఫలితాలు మరో వర్గం అనుభవిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వులిజాల గెలవయ్య మాదిగ, పెద్దిలి జంబలయ్య మాదిగ, చిన్న గల్ల యాదిగిరి మాదిగ, మేడి రమణ మాదిగ, రుక్కమ్మ మాదిగ, పోచక్క మాదిగ ,శంకరన్న మాదిగ తదితర వందలాదిమంది నాయకులు పాల్గొన్నారు.

## 'రాజ్యాధికారంలో మహిళలు స్థానం సంపాదించాలి'




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ఃమహిళలు రాజ్యాధకారములో భాగస్వాములు కావాలని అక్షరయాన్ మహిళా రచయిత్రుల వేదిక అధ్యక్షురాలు ఐనంపూడి శ్రీలక్ష్మి అన్నారు.రవీంద్రభారతిలో అక్షరాయన్ ఆధ్వర్యంలో మహిళాసంబురాలు జరిగాయి.మహిళాదినోత్సవాన్నిపురస్కరించుకుని ఈ వేడుక జరిగింది. 'శివపాదమునుంచ నేనుశిలనైనా కారాదా,కైలాసపు స్వామి మరల కలనైన రారాదా' –అంటూ భీమన్నసాహితీనిధి అధ్యక్షురాలు హైమవతి భీమన్న పాటను పాడి అలరించారు.పాల్గొన్న మహిళాప్రతిభావంతులను సత్కరించారు.మహిళాసాధికారత అన్నిరంగాల్లో ఉండాలని ఆమె కోరారు.పాఠ్యపుస్తకాలు మార్చాలని మహిళల ఔన్నత్యంపై మరింత మంచిగా పాఠ్యపుస్తకాల్లో ప్రస్తావన ఉండాలని డా.బండా సరోజన అన్నారు.ప్రపంచదేశాల్లో ఏ దేశంలో లేని శాంతి మన దేశంలోఉందని,దీన్నికాపాడుకోవాలని,మహిళలకు సముచితస్థానం ఇస్తున్నదేశం మనదేనని రంగరాజు పద్మజ అన్నారు.డా.లక్కరాజు నిర్మల మాట్లాడుతూ మహిళలు రాజకీయంగా ఎదగాలని చట్టసభల్లో స్థానం సంపాదించాలని ఆకాంక్షించారు.రాణి నల్లమోతు,విశ్వైక,,యశోద పాల్గొన్నారు.

## తెలంగాణ టి.డి.పి. వాణిజ్య విభాగం ఆర్గనైజింగ్ సెక్రెటరిగా కె.డి. దినేష్ పదవీ ప్రమాణ స్వీకారం



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర టి.డి.పి. వాణిజ్య విభాగం ఆర్గనైజింగ్ సెక్రెటరిగా గోషామహల్ నియోజకవర్గంకు చెందిన కె.డి. దినేష్ మంగళవారం పార్టీ కార్యాలయంలో టి.డి.పి. రాష్ట్ర ఇన్ఛార్జీ ఖమ్మం పార్టీ రాంమోహన్రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బక్కని నరసింహులు,పోలీస్ హిరో నెంబర్ నర్సిరెడ్డి రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు వి. దుర్గారావుల సమక్షంలో కె.డి. దినేష్ పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా గోషామహల్ నియోజకవర్గంతోపాటు పలు జిల్లాలనుంచి,జిల్లాల వారిగా వచ్చిన పార్టీ క్యాడర్ను కె.డి. దినేష్కూడ వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గోషామహల్ నియోజకవర్గంనుంచి రాంనారాయణ్ యాదవ్, ఊర్మిళాదేవి,సోమశేఖర్,ఏ.శివరాజ్, డా. ప్రేమ్ ప్రకాశ్ శర్మ, దామోదర్ శర్మ, నరేష్ జైన్,గజిబిన్కార్ ఆశోక్, నందీశ్వర్, కె. నరేష్, జ్ఞానేశ్వరి, సయ్యద్ ఉమర్, నీరజ్ వీర్,జీత్సింగ్, గురుదీప్ సింగ్, కె. రాధాకిషన్, డి. గోపాల్రావు, తౌఫిక్ఖాన్, శీను దాదా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ను కల్సిన పొదుపు సంఘాల మహిళా ప్రతినిధురాళ్లు



అబిడ్స్ జోన్,మేజర్న్యూస్ఃఅంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని,గోషామహల్ నియోజకవర్గం సర్కిల్–14 పొదుపు సంఘాల శ్రీశక్తి పట్టణ సమైక్య ప్రెసిడెంట్ రాధిక, అనురాధ, రమ్య,సంతోషి,గోషామహల్ నియోజకవర్గం డెవలప్మెంట్ ఫోరం కన్వీనర్ బద్దం సతీష్గౌడ్ల ప్రతినిధి బృందం, మినిస్టర్స్ క్వార్టర్స్లో బి.సి.సంక్షేమం,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ను ప్రత్యేకంగాకల్సి మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలంటూ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.

## మైండ్స్పేస్ పవర్ టాక్స్ కార్యక్రమంలో మాట్లాడిన వీవీఎస్ లక్ష్మణ్




హైదరాబాద్, మేజర్ న్యూస్ :మైండ్స్పేస్ బిజినెస్ పార్కు నిర్వ హించిన 'మైండ్స్పేస్ పవర్ టాక్స్' ప్రారంభ సెషన్లో, భారత మాజీ క్రికెటర్, వ్యాఖ్యాత, పండిట్ వీవీఎస్ లక్ష్మణ్, ప్రముఖ స్పోర్ట్స్ ఈవెంట్ ప్రెజెంటర్ రిద్ధిమా పాఠక్తో సంభాషణలో పాల్గొన్నారు , క్రీడలు, దైనందిన జీవితంలో, ఫీల్డ్లో మరియు వెలుపల తనకు ఎదురైన అనుభవాలను లక్ష్మణ్ ఈ సందర్భంగా వెల్లడించారు.



**IN THE COURT OF THE I ADDL. JUNIOR CIVIL JUDGE MEDCHAL - MALKAJGIRI : AT : L.B. NAGAR**

O.S.NO. 2250 OF 2022

Between:

MR. MD. ARIF ZULFIQUER ... Plaintiffs

AND

M/S. REKHA CONSTRUCTIONS AND ANOTHER ... Defendants

To,

1. M/S. REKHA CONSTRUCTIONS (Def No.1) Rep by its Proprietor, Mr. Kulwanth Singh Makkan, H.No.2-10-4/A, Habsiguda, Hyderabad
2. MR. KULWANTH SINGH MAKKAN, (Def No.1) S/o. Mr. Omkar Singh Makkan, Proprietor M/s. Rekha Constructions, H.No.2-10-4/A, Habsiguda, Hyderabad

Take notice that the Plaintiff filed above suit against you for specific performance of the agreement of sale cum construction agreement dated 17.09.1998 and other reliefs. The above case is posted to 19.03.2024 for your appearance. Therefore you are requested to appear on 19.03.2024 at 10.30 A.M. before the Honble I Addl. Junior Civil Judge : Medchal - Malkajgiri L.B. Nagar in person or by an Advocate duly instructed. If you failed to appear the case will be heard and determined in accordance with law.

(BY ORDER OF THE COURT)

**P. GIRL KRISHNA, VIKRAM RAGI,**
Counsel for Plaintiff
HIG-I, Block-2, Flat -2, Bagh-Ungampally, Hyderabad -500044.
Mobile : 9885064686

PUBLIC NOTICE

**IN THE COURT OF THE HON'BLE V ADDL JUNIOR CIVIL JUDGE- CUM -VADDL METROPOLITAN MAGISTRATE COURT, R.R.DIST AT L.B.NAGAR**

O.S.NO.129 OF 2024

Between:

1.PothepalliSridharakumari, W/o. Late Pothepalli Lakshmi KanthaRao, Age about 80 years, Occupation: Household, Resident of H.No.8-6-720/1, Plot No.31, Beside Peddagutta, B.N. Reddy Nagar, Sri Balaji Nagar, Hasthinapuram, Karmanghat, Saroornagar, Ranga Reddy District, 500070.
2. EmaniHemaSundari, D/o. Late Pothepalli Lakshmi KanthaRao, W/o. Uma Maheshwar, Age 63 years, Occupation: Retired, Resident of H.No.8-6-128/3/A, Balaji Nagar Colony, Karmanghat Village, Saroornagar Mandal, Ranga Reddy District, 500070. 3.Pothepalli Venkata Ramana, S/o. Late Pothepalli Lakshmi KanthaRao, Age 61 years, Occupation: Retired, Resident of Plot No.31, H.No.8-6-115/6, Balaji Nagar, Phase-2, B.N. Reddy, Post Vanasthalipuram, Karmanghat, Saroornagar, Ranga Reddy, 500070.
4. PothepalliMuralikrishna, S/o. Late PothepalliLaksmiKanthaRao, Age 59 years, Occupation: Retired Employee, Resident of H.No.5-11-116 to 119/508, Kalleda Apartment, Naimnagar, Beside Tejaswi School, Hanamkonda, Warangal District, 506009.

...Plaintiffs

AND

1. All Concerned
2. State of Telangana, Rep. by The Tahsildar, Saroornagar Revenue Mandal, Ranga Reddy District, Telangana State.

...Defendants

Whereas the above named Plaintiffs filed the above suit for Declaration, to declare the Plaintiffsare legal heirs of deceased namely Late Pothepalli Laksmi Kantha Raoand the matter is posted for the any claims/objections from all concern. Hence if any person(s) is/are having any claims/ objections they may appear before this Hon'ble Court on 21-03-2024 at 10:30 either in person or through an Advocate, duly instructed by you, with all relevant documents, failing which the matter will be decided on merits in Ex parte.

NOTICE SCHEDULE OF THE PROPERTY

All that the House bearing No.8-6-720/1 (PTI No.1030807659), on Plot No.31 Western Part, admeasuring an area of 150 Square yards or its equivalent to 125.41 Square meters, Out of 300 Square yards, Having Plinth Area of 900 Square feet with R.C.C. Roof., in Survey No.59/Part (Old Survey No.59 Part), in Ward No.8, Block No.6, Balaji Nagar, Adjacent to Christian Colony, Situated at Karmanghat Village, Saroornagar Revenue Mandal, Ranga Reddy District, Under G.H.M.C., L.B. Nagar Circle and bounded by:- NORTH:30'-0" Wide Road. SOUTH : Plot No.12. EAST: Plot No.31 Eastern Part. WEST :Plot No.32.

(By order of the Court)

Sd/- **KOTLA SUDHAKAR**
(Advocate)
H.No.13-18-78/A/F1, Flat No.F1, Kamala Nivas Kamala Nagar, V.V Nagar Road, addi-annaram, Saroornagar, Hyderabad, 500060.

# శ్రీ చైతన్య నాగోల్లో ఘనంగా పాద పూజ మహోత్సవం

### - తల్లిదండ్రులకు పాద పూజ చేసిన విద్యార్థులు - శ్రీ చైతన్య వినూత్న కార్యక్రమాల పట్ల తల్లిదండ్రుల హర్షం



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃశ్రీ చైతన్య పాఠశాల నాగోల్ బ్రాంచ్లో శనివారం ఫ్యామిలీ ఫెస్ట్ వేడుక ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దిల్సుఖ్నగర్ జోన్ శ్రీ చైతన్య పాఠశాల ఏ.జి.యం టి. సతీష్ మాట్లాడుతూ పాఠ్యాంశాలతో పాటు తమ తల్లిదండ్రుల పట్ల ప్రవర్తన అత్యుత్తమముగా ఉండునట్లు అవగాహన కలిగించేందుకే తమ విద్యా సంస్థలు ఫ్యామిలీ ఫెస్ట్ వేడుకలను నిర్వహిస్తుందని తెలిపారు. పిల్లలు తమ తల్లిదండ్రుల పట్ల గౌరవంగా, ప్రేమగా ఉన్నప్పుడే ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దబడతారన్నారు. పాత పూజలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు సంతోషంతో కూడిన భావోద్వేగానికి గురయ్యారు. పలువురు తల్లిదండ్రులు మాట్లాడుతూ వారి తల్లిదండ్రులని సత్కరించుకుంటూ ఇలాంటి వినూత్న కార్యక్రమాలతో భావితరాల బాలబాలికల్లో ఉత్తమ విలువ కలిగి భవిష్యత్తులో వృద్ధాశ్రమాలకు చోటు లేకుండా రూపుమారనుందని అభిప్రాయాలు వెల్లడించి పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ గోదాదేవి, ఆర్.ఐ వెంకట్రెడ్డి, అకాడమిక్ కో ఆర్డినేటర్ రఘువంశీ, డీన్ చైతన్య, సి బ్యాచ్ ఇన్చార్జ్ శ్రీధర్, ఏ.ఓ క్రాంతి, ప్రైమరీ ఇన్చార్జ్ సుధారాణి, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## అధిష్టానం మల్కాజిగిరి ఎంపీ టికెట్ ఎవరికిచ్చినా భారీ మెజారిటీతో గెలిపిస్తాం



అల్వాల్ మేజర్ న్యూస్ అల్వాల్: త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మల్కాజిగిరి ఎంపీ టికెట్ ఎవరికిచ్చినా కలిసి మెలిసి పని చేసి భారీ మెజారిటీతో గెలిపిం చుకుంటామని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశా రు. మంగళవారం అల్వా ల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ సర్వ సభ్య సమావేశం అల్వాల్ లో జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అర్హు లైన పేదలందరికీ చేరే విధంగా చూసుకునే బాధ్యత ప్రతి కార్యకర్త మీద ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టించి పని చేయాలని కార్యకర్తలకు పిలువు నిచ్చారు. రాబో యే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థిని అధిక మెజారి టీతో గెలిపించాలని కోరా రు. కార్యకర్తలు అందర్నీ సమన్వయం చేసి మల్కా జిగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెడా ఎగుర వేస్తా మని ధీమా వ్యక్తం చేశా రు. ఈ కార్యక్రమంలో నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి, మచ్చ బొల్లారం డివి జన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్, లక్ష్మి కాం త్ రెడ్డి, ఎస్ కే అప్సర్, బొబ్బిలి సురేందర్ రెడ్డి, కృాఎష్ణ గౌడ్, బిఎన్ రమేష్, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ గౌడ్, బబిత, శకుంతల నాయుడు, శశికళ, కుసు మ, గాంధీ, కవిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలకు బాసటగా జాతీయ సఫాయి కర్మచారి చైర్మన్ వెంకటేషన్

### జలమండలి ఎండి చేతుల మీదుగా చెక్కుల పంపిణీ







హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):ఇటీవల జియాగూడ బైపాస్ రోడ్డులో సీవరేజీ నెట్ వర్క్ పైపు లైన్ పనుల కోసం మ్యాన్ హోల్ లో ప్రమాదవశాత్తు మృాఎతి చెందిన శ్రీనివాస్, హనుమంతు, వెంకటేశ్వర్లు అనే ముగ్గురు కార్మికుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వం బాసటగా నిలిచింది. ఆర్థికంగా సాయం అందించి ఆదుకుంది.

జాతీయ సఫాయి కర్మాచారి చైర్ పర్సన్ ఎం.వెంకటేషన్.. మంగళవారం హైదరాబాద్ విచ్చేసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారితో మాట్లాడారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో బాధిత కుటుంబాలకు.. ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున.. మూడు కుటుంబాలకు కలిపి మొత్తం రూ.30 లక్షలు విలువైన చెక్కుల్ని తక్షణ సాయంగా జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డితో కలిసి అందజేశారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు అనుసరించి బాధిత కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశంతో.. ఈ తక్షణ సాయం అందజేశారు.అంతకుముందు చైర్ పర్సన్ ఎం.వెంకటేషన్.. ఎండీ, ఉన్నతాధికారులతో కలిసి ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని సందర్శించి పరిశీలించారు. ఘటనకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.ఎం.సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, సీజీఎంలు రఘు, మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## అభయ ఫౌండేషన్ మహిళా దినోత్సవ కార్యక్రమం లో పాల్గోన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్.. అన్నపూర్ణ కమిట్టి హల్ లో అభయ ఫౌండేషన్ అద్వర్యం లో మంగళవారం నిర్వహించిన మహిళా దినొత్సవ ముందస్తు కార్యక్రమానికి ముక్య అతిథి గా ఎమ్మేల్యే పాల్గోన్నారు .అనంతరం ఎమ్మేల్యే మహిళను ఉద్దేశించి మాట్లడుతూ తమ హక్కుల కోసం పోరాడిన ముఖ్యమైన మహిళలందరినీ స్మరించుకోవాలి..నేడు మహిళలు విజయవంతంగా ప్రపంచంలోని ప్రముఖ కంపెనీలకు నాయకత్వం వహించే వరకు ఎత్తుకు ఎదుగుతున్నారు.ఈ విదముగా మహిళలను ఉద్దేశించి మట్లాడారు .ఈ కార్యక్రమము లో మాజీ కార్పొరేటర్ కొత్త రామరావు,మహేష్ గౌడ్,సుచిత్ర, తదితరులు పాల్గోన్నారు.

## మానసిక ఆరోగ్యం అవశ్యం : వైభవి







హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరికీ మానసిక ఆరోగ్యం అవశ్యమని, దాని గురించి నిరంతరం చర్చించాలని వెభవి, న్యాయవాది స్పష్టీకరించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని స్టూడెంట్ లెఫ్ట్ ఆధ్వర్యంలో 'బ్రేవ్ టుగెదర్' (ధైర్యంగా కలిసి ఉండడం) అనే అంశంపై మంగళవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మేబెల్అన్-న్యూయార్క్ 'యువా'ల సంయుక్త సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ, మానసిక ఆరోగ్య అవగాహన ఆవశ్యకతను నొక్కి చెప్పారు.మానసిక ఆరోగ్యంపై నిరంతర చర్చించాల్సిన ఆవశ్యకతను వెత్తేవి ప్రస్తావిస్తూ, కళాశాల విద్యార్థులలో గణనీయమైన శాతం ఒత్తిడి,నిరాశ,ఆందోళన,ఆత్మహత్య ఆలోచనలను ఎదుర్కొంటున్నట్టు గణాంకాలతో సహా వివరించారు. బ్రేవ్ విధానాన్ని ఆమె పరిచయం చేస్తూ, వర్తమానంలో ఉండడం, సరైన అమరికను సృాఎష్టించడం, ప్రశ్నలు అడగడం, భావాలను ధృాఎవీకరించడం, చర్యను ప్రోత్సహించడం వంటి దశలను పరిచయం చేశారు. స్వీయ సంరక్షణ కోసం ప్రతిరోజూ పది నిమిషాలు మన కోసం ఏదైనా చేయడానికి కేటాయించడం, చికిత్సను ఒక ఎంపికగా అన్వేషించడం, సవాళ్లకు చురుకుగా పరిష్కారాలను వెతకడం వంటి ఆచరణాత్మక చిట్కాలను వెభైవి అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారి మానసిక శ్రేయస్సును మెరుగుపరచడానికి, అవసరమైన ప్పుడు మద్దతు కోరేందుకు చురుకెన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమం మానసిక ఆరోగ్య అవగాహనను ప్రోత్సహించడానికి, వ్యక్తుల మానసిక ఆరోగ్య ప్రయాణానికి మార్గదర్శనం చేయడానికి విలువైన సూచనలను అందించింది.

## తాజ్ హొటల్లో కొలువు దీరిన సూత్రా ఎగ్జిబిషన్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: నగర వస్త్ర ప్రియుల కోసం ఒక ప్రీమియం ఫ్యాషన్ మరియు లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్ అయిన సూత్ర ఎగ్జిబిషన్ ను నగరంలో ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ఎగ్జబిషన్ భారతదేశంలోని ప్రతిభావంతులైన ఫ్యాషన్ డిజైనర్లకు వారి క్రియేషన్స్ ను హై-ఎండ్ క్లయింట్లకు వరకు మళ్లించేందుకు ఈ సుత్రా ఎగ్జిబిన్ ఒక వేదికను అందిస్తుందనీ నిర్వాహకులు తెలిపారు. మార్కెట్ ప్రీమియం, వస్త్ర రంగాల్లో ఎక్కువ మంది పాల్గొనే బ్రాండ్లు ఉంటాయనీ, చిన్న, మధ్య తరహా సంస్థలు పాల్గొనే కంపెనీల లో అధిక భాగాన్ని ఏర్పాటు చేస్తాయనీ కూడా తెలిపారు .వ్యాపారవేత్తలు తమ సరికొత్త డిజైన్స్ ను ఒకే వేదిక మీద వేలాది మంది వీక్షకులకు ప్రదర్శించడానికి ఒక మంచి వేదికగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళల కోసం, పండుగ, వివాహ, ఫ్యూజన్ దుస్తులు అన్నీ అందుబాటులో ఉంటాయనీ హస్తకళలు, నగలు, ఉపకరణాలు, గిఫ్ట్ ఐటమ్స్, హోమ్ వేర్ వంటి విభాగాల నుండి ఉత్పత్తులు ప్రదర్శించ బడతాయన్నారు. ఎగ్జిబిషన్ గోయర్స్, చిన్న వ్యాపార యజమానులు, ఫ్యాషన్ ఔత్సాహికులు, ఫ్యాషన్ లేబుల్స్ ఉత్పత్తిదారులు, పెద్ద వ్యాపారవేత్తలు, ఇతరులతో సహా నేరుగా మా అతిథులు మాట్లాడే అవకాశం వినియోగ దారులకు వుంటుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మోడల్స్ అందమైన దుస్తులు ధరించి నిర్వహించిన క్యాట్ వాక్ చూపరులను అమితంగా ఆకట్టుకుంది.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : మహిళా సమాఖ్య మరియు ప్రేమ్ నగర్ మహిళా మండలి ఆధ్వర్యంలో ప్రేమ్ నగర్ లోని అంబేద్కర్ భవన్లో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి కుమారి కుష్బూ గుప్త , జిహెచ్ఎంసి సర్కిల్ 18 అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రాజెక్టు అధికారిని ఆశ, సెయింట్ క్రిస్టఫర్ కాన్వెంట్ హై స్కూల్ ఫౌండర్ డాక్టర్ మైకేల్ బ్రిగేడ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. యువజన అధికారి కుష్బూ గుప్తా మాట్లాడుతూ నారి శక్తి చాలా బలమైనదని, వారు అనుకుంటే ఏదైనా చేయగలరని అన్నారు. మహిళ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆశ మాట్లాడుతూ మహిళలు పొదువు తోనే అభివృాఎద్ధి సాధించగలరని పొదువులోనిదే ఆ ఇల్లు సంస్కారహీనమవుతుందని అన్నారు. డాక్టర్ మైకేల్ బ్రిగేట్ మాట్లాడుతూ మహిళలందరూ ఐకమత్యంగా కులమతాలకు అతీతంగా ముందుకు సాగాలని, వారు ఉండే ప్రాంతంలో క్రియాశీలకంగా వ్యవహరించాలని అన్నారు. ఈ సందర్భంగా వారు ముఖ్య అతిధులతో వారు నిర్వహించిన క్రీడల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మహిళల అభివృాఎద్ధి కొరకు కృాఎషి చేస్తున్న వారికి ఉత్తమ మహిళా అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మధురవేణి ప్రధాన కార్యదర్శి సునీత, ప్రేమనగర్ మహిళా మండలి అధ్యక్షురాలు బాలమణి, యువజన మహిళా సంఘాల సమన్వయకర్త జాతీయ యువజన అవార్డు గ్రహీత కే. భగవాన్ దాస్ మహిళ మండలి నాయకులు జ్యోతి లతా పద్మ లక్ష్మి శారద తదితరులు పాల్గొన్నారు.

## సన్మానం



హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో పనిచేస్తున్న శాఖా గ్రంధాలయం బతుకమ్మ కుంట( తార్నాక) పోలీస్ డిపార్ట్మెంట్లో కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయినా బాలకృాఎష్ణ మరియు మణికంఠ కు హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి పద్మజా మేడం శాల్వాతో సన్మానం చేయడం జరిగింది.:ముషీరాబాద్ మేజర్ న్యూస్

# మహిళా సాధికారితతోనే గొప్ప అభివృద్ధి : ఉప్పల



## అంగరంగ వైభవంగా మహిళా దినోత్సవ వేడుకలు

ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ ;మహిళ సాధికారితతోనే గొప్ప అభివృద్ధి సాధ్యం అవుతుందని అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, పర్యాటకశాఖ అభివృఎద్ధి మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా పేర్కొన్నారు. ఐవిఎఫ్ రాష్ట్ర మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నాగోల్ పిబిఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. సుమారు 6000 మంది మహిళలు కార్యక్రమంలో పాల్గొనగా మహిళలకు ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఉచితంగా వారికి కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉచిత వైద్య శిబిరంలో దంత పరీక్షలు చేశారు. తలసేమియా వ్యాధిగ్రస్తులకు ఐవిఎఫ్ సేవాదళ్ చైర్మన్ బాలు గుప్త ఆధ్వర్యంలో ఇప్పటివరకు 2000 యూనిట్ల రక్తాన్ని వ్యాధిగ్రస్తులకు అందజేశారు. ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదింటి అమ్మాయిలు ఇద్దరికీ వుస్తె మెట్టెలు చీర గాజులు విరాళంగా అందజేశారు.

ఈ సందర్భంగా మానవ జాతికి మహిళ ఒక వరమని, మహిళా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృాఎషి చేయాలన్నారు.సామాజిక సేవలో ఆర్యవైశ్యులు ముందుండాలన్నారు. ఆర్య వైశ్యులు వ్యాపారం చేయడంలో మాత్రమే కాదు, సామాజిక సేవలోను ముందుంటారని, ఐవిఎఫ్ ఆధ్వర్యంలో ప్రిలిమినరీ పాస్ అయి ఐఏఎస్ చదువుతున్న 40 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశామన్నారు. ఊర్లో బడి, గుడి, అన్నదానం, సామాజిక సేవా కార్యక్రమాలు చేయడానికి ఆర్యవైశ్యులు ముందుండాలన్నారు.ఎమ్మెల్సీ బొగ్గారవు దయానంద్, గంజి రాజమౌళి గుప్తా మాట్లాడుతూ కుటుంబ అభివృఎద్ధిలో గృాఎహిణిగా స్త్రీ పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ మొగలపల్లి ఉపేందర్, రమేష్, ఉప్పల రాజేశ్వర్, బాబురావు, కొత్తకోట ఎంపీపీ మౌనిక, సురేందర్ గుప్త, రమేష్, గౌరిశెట్టి ప్రభాకర్, కూర నాగరాజు, ఎల్వి.కుమార్, చంచల శర్మ, పొద్దుటూరి రాజేశ్వర్, యాంకర్ రవి, జెడ్పిటిసి మేఘమాల, ఐ వి ఎఫ్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న, రాష్ట్ర జనరల్ సెక్రటరీ పబ్బ చంద్రశేఖర్, కటకం శ్రీనివాస్, కట్ట రవికుమార్, కాచం రాజశేఖర్ గుప్త, నరేష్ గుప్తా, రొంపల్లి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిమ్స్ వద్ద చలివేంద్రం ప్రారంభం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: నిత్యం వేలాదిమంది రోగులు, రోగుల సహాయకులు సందర్శించే నిమ్స్ ఆసుపత్రి వద్ద మంచుకొండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సుమారు మూడు నెలల పాటు కొనసాగనున్న ఈ చలివేంద్రాన్ని నిమ్స్ ఆసుపత్రి సూపరింటెండెంట్ నిమ్మ సత్యనారాయణ, ఫౌండేషన్ డైరెక్టర్ మంచుకొండ ప్రకాశం, వైద్యులు కృాఎష్ణారెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకాశం మాట్లాడుతూ ఎంత సంపాదించినా దొరకని సంతృాఎప్తి సేవా కార్యక్రమాల్లో లభిస్తుందని అన్నారు. రోగులు వారి సహాయకుల తో పాటు ప్రధాన రహదారిపై ప్రయాణించే ప్రతి ఒక్కరి దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చిన వారికి స్వచ్ఛమైన నీటిని అందించేందుకు వ్యూరిఫై చేసిన నీటిని అందిస్తున్నట్లు చెప్పారు. సుమారు రోజుకి పది వేల లీటర్ల వరకు సరఫరా చేసేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ డైరెక్టర్లు రవికుమార్, సురేందర్, వరుణ్ కుమార్, అరుణ్ కుమార్, కోఆర్డినేటర్ శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం కోసం పనిచేసే నాయకుడికి ఓటమి ఉండదు : ఎమ్మెల్యే కేపీ

గాజులరామారం మేజర్ న్యూస్ : సంక్షేమం కోసం పనిచేసే నాయకుడికి ఓటమి ఉండదని కుత్బుల్లాపూర్ ప్రజలు నిరూపించారని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పేర్కొన్నారు. మంగళవారం 125 - గాజుల రామారం డివిజన్ కైసర్ నగర్ కమిటీ హాల్ నందు ఓం మణికంఠ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్వర్యంలో నిర్వహించిన అభినందన సభ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుల సంఘాల అభివృాఎద్ధి, అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తూ హెయిర్ సెలూన్లకు ఆస్తి పన్ను మినహాయింపు వంటి వాటిని కల్పించామన్నారు. అంతేకాక ఎప్పటినుంచో అపరిష్కృాఎతంగా మిగిలిన నాయి బ్రాహ్మణ సేవా భవనం శంకుస్థాపన చేసుకొని నిర్మాణం చేపట్టామన్నారు. రానున్న రోజుల్లో కూడా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అభివృాఎద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. సంక్షేమం కోసం పనిచేసే నాయకుడికి ఓటమి ఉండదని 85576 ఓట్ల మెజారిటీని కుత్బుల్లాపూర్ ప్రజలు నాకు అందించడమే ఇందుకు నిదర్శనమన్నారు. అనంతరం నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదానికి గురైన నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యుడికీ వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించిన మంచి మనసున్న నేత ఎమ్మెల్యే కేపీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, మక్సూద్ బాయ్, ఎల్లా గౌడ్, కుత్బుల్లాపూర్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు జి. వెంకటేశ్వర్లు నాయి, ప్రధాన కార్యదర్శి విఎస్ఆర్ వెంకటేష్, మాజీ అధ్యక్షులు రేనయ్య నాయి, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, కుత్బుల్లాపూర్ నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు శ్రీనివాస్, చంటి, సూర్యచంద్రరావు, అశోక్, భీమ్ రావ్ , హనుమంతు, రవి, హరికృాఎష్ణ, నరేష్, తులసిరాం, కాశన్న, సంగమేష్, దాసు, సతీష్, ప్రసాద్, రమేష్, ప్రభాకర్, సాయి, మహేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.



# సిఐ అశోక్‌రెడ్డికి చేపూరి శంకరయ్య శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్ న్యూస్ః వనస్థలిపురం సిఐగా బాధ్యతలు చేపట్టిన వై. అశోక్‌రెడ్డికి మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు, సామాజిక కార్యకర్త చేపూరి శంకరయ్య శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో సిఐని కలిసి శంకరయ్య మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శివారు కాలనీ అయిన కప్పల చెరువు కట్టపై ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండా పెట్రోలింగ్ పెంచాలని ఈ సందర్భంగా సిఐని కోరారు. కార్యక్రమంలో సిహెచ్. చైతన్య పాల్గొన్నారు.

# పొన్నం ప్రభాకర్‌ను కలిసిన తూము వినయ్ కుమార్



కూకట్ పల్లి, మేజర్ న్యూస్:తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఎమ్మెల్యే క్వార్టర్స్ లోనీ కార్యాలయంలో మర్యాదగావురంగా కలిసి శాలువాతో సత్కరించి వూల బొకేను ఇచ్చి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ, ఓబిసి వర్కింగ్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తూము వినయ్ కుమార్ వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. అదేవిధంగా వీరితో పాటు జూబ్లీహిల్స్ కాంటెస్ట్ నవీన్ యాదవ్, బల్కంపేట్ ఎల్లమ్మ దేవాలయం సందర్శించి అమ్మవారి విశేష వూజా కార్యక్రమాలను చేసి ఆ అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని తదుపరి కార్యాచరణను మొదలు పెట్టాలని నిర్ణయించారు, ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ నేషనల్ ఓబీసీ చైర్మన్ అజయ్ సింగ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబిసి వర్కింగ్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టినందుకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు, రేవు రాబోయే ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో నియోజకవర్గాలలో డివిజన్ వారీగా కమిటీలు ఏర్పాటు చేయాలని వారు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బీసీ సంఘం అధ్యక్షులు తేళ్ల హరికృాఎష్ణ పాల్గొనడం జరిగింది.

# అంబీర్ చెరువును అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతాం : డిప్యూటీ మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : చెరువుల సుందరీకరణ ద్వారా పిల్లలతో పాటు పెద్దలు కూడా బయటికి వచ్చి సేదదీరే అవకాశం ఉంటుందని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ అంబీర్ లేక్ పరిసరాలు, వాకింగ్ ట్రాక్ సమస్య లను డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ 8వ డివిజన్ కార్పొరేటర్ సురేష్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వాకర్స్ తో మాట్లాడుతూ అక్కడ పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. మార్నింగ్ వాకర్స్ మేరకు అంబీర్ చెరువు పరిశీలించి వాకర్స్ సమస్య లను ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి దృాఎష్టికి తీసుకెళ్ళి సంబంధిత అధికారులతో చర్చించి తొందర్లోనే అత్యుత్తమ సౌకర్యాలతో, ప్రజలకు ఆహ్లాదం పంచేలా అభివృాఎద్ధి చేస్తామని తెలిపారు. వాకింగ్ చేసుకోవడానికి వచ్చే ప్రజలకు, వృాఎద్ధులకు, పిల్లలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వాకింగ్ ట్రాక్ ను అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో అన్ని రకాల మౌలిక వసతులు కలిపిస్తామని డిప్యూటీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మార్నింగ్ వాకర్స్, సీనియర్ సిటిజెన్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు ఇస్తే ప్రభుత్వంలో భాగస్వాములు అవుతాం : తెలంగాణ సర్పంచుల సంఘం నేతలు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణలో సర్పంచులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకుంటున్నా ... కాంగ్రెస్ ప్రభుత్వం తమ పెండింగ్ బిల్లులను విడుదల చేయకపోవడం బాధాకరమని తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి కొలన్ శ్రీనివాస్ రెడ్డిలు ఆవేదన చెందారు. ఈ మేరకు హైదర్గూడా లోని ఎన్ఎస్ఎస్ భవనంలో వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన సర్పంచులతో కలిసి వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రామాల అభివృాఎద్ధి కోసం సర్పంచులు ఆస్తులను తాకెట్టు పెట్టి , అప్పులతో అభివృాఎద్ధి పనులు చేశారని తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం తమకు రావాల్సిన రూ. 1200 కోట్ల బకాయిలను విడుదల చేయకుండా తమను మానసిక వేదనలకు గురిచేసిందని గుర్తు చేశారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పేందుకు, కాంగ్రెస్ పార్టీకి సహకరించి ప్రభుత్వం ఏర్పాటులో భాగస్వాముల మయ్యామని అన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు తమకు అవార్డులు తప్ప .. బిల్లులు ఇవ్వలేదని వాపోయారు.



ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక సర్పంచుల ఆర్థిక ఇబ్బందుల గురించి అసెంబ్లీలో సైతం ప్రస్తావించకపోవడం బాధాకరమని చెప్పారు. తమ బిల్లుల కోసం ఇప్పటివరకు గాంధేయ మార్గంలో పోరాడమని స్పందించకుంటే భారీ స్థాయిలో తిరగబడతామని హెచ్చరించారు రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి స్థానంలో వందకు తగ్గకుండా నామినేషన్లు వేస్తామని పేర్కొన్నారు. సర్పంచులకు భరోసా కలిగేలా ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి నిధులను విడుదల చేసి తమను ఆదుకోవాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటై 100 రోజులు గడుస్తున్నా తమ బిల్లులపై ప్రభుత్వ పెద్దలు పెదవి విప్పకపోవడం బాధాకరమన్నారు. మంగళవారం ప్రజా భవన్ లో జరిగిన ప్రజావాణిలో స్టాండింగ్ కమిటీ వైస్ చైర్మన్ చిన్నారెడ్డికి తమ సమస్యపై వినతి పత్రం అందజేశామని తెలిపారు.

. దీనిపై ప్రభుత్వం ప్రకటన చేసి సర్పంచుల ప్రాణాలు నిలపాలని లేకుంటే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ నేతలు వెల్లడించారు. ఈ సమావేశంలో సర్పంచులు రాజారాం ,సుభాష్, రత్నాకర్ రావు ,చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా నాసిరకం మందులను విక్రయిస్తున్న మెడికల్ షాపులు, క్లినిక్‌లపై చర్యలు తీసుకోవాలి

## అనధికారికంగా నిర్వహిస్తున్న మెడికల్, క్లినిక్ లపై డ్రగ్ కంట్రోల్ అడ్మిస్ట్రేషన్ అధికారులు తనిఖీలు నిర్వహించాలి : ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):రాష్ట్ర వ్యాప్తంగా నాసిరకం మందులను విక్రయిస్తున్న మెడికల్ షాపులు, క్లినిక్ లపై చర్యలు తీసుకోవాలని,అనధికారికంగా నిర్వహిస్తున్న మెడికల్, క్లినిక్ లపై డ్రగ్ కంట్రోల్ అడ్మిస్ట్రేషన్ అధికారులు తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్ వి. బి. కమలహాసన్ రెడ్డికి ఏ ఐ వై ఎఫ్ బృందం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ★ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కె. ధర్మేంద్ర★ లు సంయుక్తంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మెడికల్ షాపుల్లో నాసిరకం మందులను విక్రయిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా క్లినిక్ లు నడుస్తున్నాయని వారు ఆరోపించారు. మెడికల్ షాపుల్లో యాంటీ బయోటిక్స్ ఇంజక్షన్ లను విచ్చలవిడిగా విక్రయిస్తున్నారని, రాష్ట్రంలో అనేక క్లినిక్ లు అనుమతులు లేకుండా విచ్చలవిడిగా ప్రకటనలు ఇవ్వడంతోపాటు, డయాబెటిస్, బ్లడ్ ప్రెషర్ ట్రీట్మెంట్ టెస్టులు అంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వారు ఆరోపించారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలోని మెడికల్ షాపుల యజమానులు, క్లినిక్, మెడికల్ ఏజెన్సీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని. ఓ పక్క మందుల దుకాణం, మరో పక్క క్లినిక్ లను అక్రమంగా నడిపిస్తూ,ఇక్కడికి వచ్చే రోగులను అర్హతలేని వైద్యులతో పరీక్షలు నిర్వహిస్తూ వారి ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. వైద్యుడి ప్రిస్కిప్షన్ ఉంటేనే మందులు అందించాలనే ప్రభుత్వ నిబంధన ఉన్నా దానినెవరూ పట్టించుకోవడం లేదన్నారు. మెడికల్ షాపు ఏర్పాటు చేయాలంటే ఫార్మన్ సర్టిఫికేట్ ఆనసరం ఉంటుంది. ఆ సర్టిఫికేట్ ఆధారంగా అధికారులు లైసెన్స్ జారీ చేస్తారన్నారు. వైద్యం వ్యాపారంగా మారిన క్రమంలో కొంతమంది ఫార్మసీ చేసి ఉన్నత చదువులు చదివేవారికి సంబంధించి ఫార్మన్ సర్టిఫికేట్లను అద్దెరూపేణ తీసుకుని లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని ఆరోపించారు. సర్టిఫికేట్లో ఉన్న పేరుతోనే లైసెన్స్ మంజారవుతుంది.సదరు ఫార్మాసిస్టు షాపులో తప్పసరిగా ఆ లైసెన్సు దారుడు మందులు విక్రయించాల్సి ఉంటుంది. కానీ నగరంలోని చాలాషాపుల్లో అవగాహన లేనివారితో మందులను విక్రయిస్తున్నారని వారు ధ్వజమెత్తారు. అదే విధంగా జనరిక్ మందులను సైతం ఎక్కువ ధరకు విక్రయిస్తూ అక్రమాలకు పాల్పడున్నారని, అగిడిన వారికి తప్ప రశీదులను కూడా ఎవరికీ ఇవ్వడం లేదని వారు అన్నారు. వివిధ ప్రాంతాల్లోని ఫార్మసీలలో నాణ్యతా లోపంతో తయారు చేసిన వివిధ రకాల మందులను అమ్మే హోల్ సేలర్లు అతి తక్కువ ధరపై వీటిని రిటైలర్లకు సరఫరా చేస్తున్నారని, ఈ మందుల ధరలు వారికి అసలు ధరకంటే 70శాతం నుంచి 50శాతం వరకు తక్కువతో సరఫరా అవుతాయన్నారు. వీటిని బ్రాండెడ్ మందుల ధరతో రోగులకు అంటగడుతున్నారన్నారు. ఈ మందులనే డాక్టర్లు రాసేలా వారికి నజరానాలు అందిస్తున్నారని విమర్శించారు. వాస్తవానికి మెడికల్ షాపులకు సరఫరా అయ్యే మందులలో కొన్ని ముఖ్యమైన ముందులు షెడ్యూల్ హెచ్ హెచ్చరికలతో సరఫరా అవుతాయని, అలాంటి మందులను డాక్టర్ ప్రిస్కిప్షన్ ఉంటేనే విక్రయించాలన్నారు. ఈ మేరకు రిజిస్టర్ మెయింటెన్ చేస్తే కొనుగోలు చేసిన మందులు ప్రతిరోజూ రిజిస్టర్లో నమోదు చేయాల్సి ఉండాలని, కానీ ఎలాంటి ప్రత్యేక నమోదు రిజిస్టర్లు మెయింటెన్ చేయడం లేదన్నారు. కొన్ని మెడికల్ షాపుల్లో రాత్ర షాపు మూసే ముందు కొన్ని మందులకు సంబంధించి బిల్లులను కట్ చేస్తూ నిబంధనల నుంచి తప్పించుకుంటున్నారని ధ్వజమెత్తారు. ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడుతోన్న మెడికల్ మాఫియాపై డ్రగ్ కంట్రోల్ అడ్మిస్ట్రేషన్ అధికార యంత్రాంగం ఉక్కుపాదం మోపాలని, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏ ఐ వై ఎఫ్ డిమాండ్ చేస్తుందన్నారు. డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అనుమతులు లేకుండా యాంటీబయోటిక్ ఇంజక్షన్లు తయారు చేస్తున్న కంపెనీలపై రాష్ట్ర వ్యాప్తంగా నాసిరకం మందులను విక్రయిస్తున్న మెడికల్ షాపులు, అనధికారికంగా నడుస్తున్న క్లినిక్ లపై దాడులు నిర్వహించి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. సత్య ప్రసాద్, శ్రీమాన్ పాల్గొన్నారు.

# మెడికవర్ ఉమన్ చైల్డ్ హాస్పిటల్స్‌లో పుట్టుకతో వచ్చిన అరుదైన వైకల్యంకి

## 16నెలల శిశువుకి విజయవంతంగా సర్జరీ చేసి పాప ప్రాణాలను కాపాడిన పీడియాట్రిక్ వైద్య విభాగం వైద్యులు



హైదరాబాద్ ,మేజర్ న్యూస్ : టాంజానియాకు చెందిన 16 నెలల శిశువుకి పుట్టుకతో వచ్చిన అరుదైన వైకల్యంతో (శరీరం వెలుపల గుండెతో ఉదరభాగంతో ) జన్మించిన శిశువుకు పీడియాట్రిక్ కార్డియాక్ సైన్సెస్ టీమ్ పీడియాట్రిక్ సూపర్ స్పెషాలిటీ టీమ్ విజయవంతంగా సర్జరీ చేసి పాప ప్రాణాలను కాపాడారు. గుండె, ఛాతీ గోడ ఉదర ప్రాంతాలను ప్రభావితం చేసే సంక్లిష్ట లోపాల పుట్టుకతో జన్మించిన పాపకు గుండె ఛాతీ కుహరం వెలుపల కొట్టుకోవడం,చర్మంతో మాత్రమే కప్పబడి ఉండటం, ఆమె ప్రేగులు ఇతర ఉదర అవయవాలు బయటకు పొడుచుకు వచ్చి పలుచ ని పొరతో కప్పబడి ఉండటం కనుగొనబడింది. పెంటలజీ ఆఫ్ కాంట్రెల్ అని పిలువబడే ఈ పరిస్థితి డాక్టర్స్ కు సవాలుతో కూడుకున్నది. కాంట్రెల్ యొక్క పెంటాలజీ అనేది చాలా అరుదైన పుట్టుకతో వచ్చే రుగ్మత, ఇది దిగువ స్టెర్నమ్, డయాఫ్రాగమ్, పొత్తికడుపు గోడ, పెరికార్డియం గుండెకు సంబంధించిన మధ్యరేఖ లోపాల కలయికతో ఉంటుంది. ఈ పరిస్థితిని నిర్వహించడానికి మల్టీడిసిప్లినరీ విధానం ప్రత్యేక శస్త్రచికిత్స నైపుణ్యం అవసరం, విజయవంతమైన ఫలితాలను సాధించడం ముఖ్యంగా సవాలుతో కూడుకున్నది. ముఖ్యంగా ఎస్పీ ఓ2 95% ఉండాలి కానీ ఈ శిశువుకి 63% ఉండటం పెద్ద సవాలుతో కూడుకున్నది, సాధారణంగా ఆక్సిజనేటెడ్ రక్తం ఎర్రగా కనిపించే ధమనులు గుండె నుండి రక్తాన్ని తీసుకువెళతాయి డీఆక్సిజనేటెడ్ రక్తం నీలం రంగులో కనిపించే సిరలు గుండెకు రక్తాన్ని తిరిగి పంపుతాయి అది పూర్తి పరిణామం చెందలేదు. కానీ ఈ శిశువుకు జఠరిక ఒక్కటే ఉండటం వల్ల రక్తాన్ని ఇతర భాగాలకు పంపించడం మాత్రమే జరుగుతుంది. నీలం రంగులో ఉండే రక్తాన్ని లంగ్స్ కి పంపటానికి ప్రత్యేక సిరల ద్వారా లంగ్స్ కి అమర్చడం జరిగింది. 14 గంటల వ్యవధిలో జరిగిన ఈ సర్జరీ, పీడియాట్రిక్ కార్డియాలజీ పీడియాట్రిక్ సర్జరీలలో ప్రత్యేకత కలిగిన అత్యంత శిక్షణ పొందిన సర్జన్ల రెండు బృఎందాల మధ్య సహకార ప్రయత్నం. వారి సమన్వయ ప్రయత్నాలు వివరాలకు ఖచ్చితమైన శ్రద్ధ ప్రక్రియ యొక్క సంక్లిష్టతలను నావిగేట్ చేయడంలో శిశువుకు సాధ్యమైనంత ఉత్తమమైన ఫలితాన్ని నిర్ధారించడంలో కీలక పాత్ర పోషించింది. టిఐబిఎ హాస్పిటల్ సహకారంతో టాంజానియాలోని దార్ ఎస్ సలామ్లోని మెడికవర్ ఉమన్, చైల్డ్ హాస్పిటల్స్ ఔట్రీచ్ ఒపిడి లో రోగి నిర్ధారణ అయింది. ప్రత్యేక సంరక్షణ ఆవశ్యకతను గుర్తించి, శస్త్రచికిత్స కోసం చిన్నారిని భారత్కు తీసుకువచ్చారు. చికిత్సకు పీడియాట్రిక్ కార్డియాలజిస్టు, సివిటి సర్జన్లు, పీడియాట్రిక్ సర్జన్లు, ప్లాస్టిక్ సర్జన్లు, పీడియాట్రిక్ కార్డియాక్ అనస్థటిస్టు, ఇంటెన్సివిస్టు నర్సింగ్ సిబ్బందితో కూడిన మల్టీడిసిప్లినరీ బృఎందం నైపుణ్యం అవసరం,అందరూ కలిసి పాపకు చికిత్స అందించి ప్రాణాలను కాపాడటం జరిగింది. డాక్టర్ ఆశిష్ సప్రే, డాక్టర్ శ్రీనివాస్ కిని, డాక్టర్ మధు మోహన్ రెడ్డి, డాక్టర్ రవీందర్ రెడ్డి పరిగే, డాక్టర్ పవన్ ప్రసాద్, డాక్టర్ మధు వినయ్, డాక్టర్ సంధ్య (పీడియాట్రిక్ అనస్థీసిస్ట ),డాక్టర్ నిర్మల్ రెడ్డి (పీడియాట్రిక్ అనస్థీసిస్ట ) మా ప్రత్యేక నర్సింగ్ బృఎందం నేతృఎత్వంలో,రోగికి ఫిబ్రవరి 22న 14 గంటల పాటు విజయవంతంగా ఆపరేషన్ చేయడం జరిగింది. శస్త్రచికిత్స అనంతరం,రోగి ఇప్పుడు 10 రోజులలోపు డిశ్చార్జికి సిద్ధంగా ఉంది. పీడియాట్రిక్ కార్డియాలజిస్ట డాక్టర్ ఆశిష్ సప్రే మాట్లాడుతూ.. తన సంతృఎప్తిని వ్యక్తం చేస్తూ, ఇంత చిన్న రోగిలో ఈ సంక్లిష్టమైన అరుదైన పుట్టుకతో వచ్చే లోపానికి విజయవంతంగా చికిత్స అందించినందుకు మేము సంతోషిస్తూన్నాం. మా మల్టీడిసిప్లినరీ స్పెషలిస్ట్ బృఎందం మధ్య సహకారం,మెడికవర్ ఉమెన్, చైల్డ్ హాస్పిటల్స్,హైటెక్ సిటీ యాజమాన్యం సహకారం తో హాస్పిటల్ యొక్క అధునాతన సౌకర్యాలు ఈ విజయాన్ని సాధ్యం చేశాయి.పీడియాట్రిక్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ మధు మోహన్ రెడ్డి. బి మాట్లాడుతూ 55 లక్షల మందిలో ఒక్కరే ఇలా వుడతారు, ప్రపంచంలో ఇప్పటివరకు 90 మందిని మాత్రమే చూడటం జరిగింది , భారతదేశంలో మొట్టమొదటిది ఈ శిశువుకి జరిగిన సర్జరీ. పీడియాట్రిక్ కేర్లో అత్యాధునిక సౌకర్యాలు అత్యంత నైపుణ్యం కలిగిన నిపుణుల బృఎందం నిరంతరం రోగులకు అత్యున్నత స్థాయి సంరక్షణను అందించడానికి అంకితం చేయబడిందని డాక్టర్ మధు మోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ శస్త్రచికిత్స యొక్క విజయవంతమైన ఫలితం చాలా క్లిష్టమైన కేసుల ను కూడా విశ్వాసం నైపుణ్యంతో నిర్వహించడం లో మా సామర్థ్యాలకు నిదర్శనం అని తెలిపారు.సీవిటి సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ కిని మాట్లాడుతూ సవాలుతో కూడిన కేసును విజయవంతంగా చికిత్స చేయడంలో మా నైపుణ్యాన్ని అందించినందుకు మేము సంతోషం తెలుపుతున్నాము. కుటుంబం యొక్క నమ్మకం సహకారంతో పాటు మా బృఎందం యొక్క సమన్వయ కృఎషి ఫలితంగా సానుకూల ఫలితం లభించింది అన్నారు. ఈ విజయం భారతదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా కూడా పీడియాట్రిక్ రోగులకు అధిక-నాణ్యత, మల్టీస్పెషాలిటీ సంరక్షణను అందించడంలో మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్ తన ప్రతేకతను చాటుకున్నది.

# హెల్త్ సిబ్బందికి వస్తువులను పంపిణీ చేసిన శ్రీశైలం యాదవ్



కొంపల్లి మేజర్ న్యూస్ : కొంపల్లి పురపాలక సంఘ కార్యాలయములో మంగళవారం చైర్ పర్సన్ సన్న శ్రీశైలం యాదవ్ చేతుల మీదగా ఇవ్వాల్సిన సబ్బులు, నూనెలు బెల్లం వస్తువులను కొంపల్లి పురపాలక పబ్లిక్ హెల్త్ సిబ్బందికి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమములో వైస్ చైర్ పర్సన్ రాత్లవత్ గంగయ్య నాయక్, 18వ వార్డు కౌన్సిలర్ శ్రీ డప్పు కిరణ్ కుమార్, వార్డు ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సైన్స్ ఫెయిర్..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ముషీరాబాద్ నియోజకవర్గంలోని కవాడిగూడ డివిజన్లోని కెమ్ బ్రిడ్జ్ పాఠశాల ఏర్పాటుచేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు ముఠా గోపాల్‌హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు విద్యార్థులు బాగా చదువుకొని అన్ని రంగాల్లో పైకి రావాలని చదువు పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. కేంబ్రిడ్జ్ గ్రామర్ స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ వల్లల శ్యామ్ యాదవ్, స్కూల్ కరెస్పాండెంట్ రఘు, వల్లాల శ్రీనివాస్ యాదవ్, సయ్యద్ భక్తి ఆర్, కరిక కిరణ్, శ్రీహరి, దుర్గా స్వామి, ప్రవీణ్, రూప, మంజుల పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# షాజహాన్ షేక్‌ను ఉరితీయాలని నిరసన



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కూకట్పల్లి విభాగ్ మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో వెస్ట్ బెంగాల్, తృఎణమూల్ కాంగ్రెస్ కి సంబంధించిన నాయకుడు షాజహాన్ షేక్ ను ఉరితీయాలని నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ప్రియాంక మాట్లాడుతూ దేశం అంతా చర్చ జరగుతున్న ఘటన వెస్ట్ బెంగాల్ రాష్ట్రంలోని సందేశ్ ఖాళీ ప్రాంతానికి సంబంధించిన గిరిజన ప్రజలపై తృఎణమూల్ కాంగ్రెస్ నాయకుడు షాజహాన్ షేక్ చేస్తున్నటువంటి దాడులు, మహిళలను తమ స్వంత పార్టీ కార్యాలయల్లో లైంగిక వేధింపులు, హత్యాచారలకు గురి చేయడం సిగ్గు చేటు. ఇప్పటికీ కూడా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ ఘటన పై స్పందించకపోవడం వల్ల మండిపడ్డారు. మమత బెనర్జీ కూడా ఒక మహిళనే కదా ఇంకోక మహిళ గురించి ఎందుకు ఆలోచించలేకపోతున్నారు. వెస్ట్ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం షాజహాన్ షేక్ ను వెంటనే కఠినంగా శిక్షించి, బాధితులకు న్యాయం జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కన్వీనర్ నాగేష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మృఎత్యుంజయ చింతల్ నగర సంయుక్త కార్యదర్శి గౌతమ్, లక్ష్మి శ్రీ, హేమ, సాయి తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో డాక్టర్ కావ్యకు స్థానం

## - 31 ఏళ్ల 9 నెలలకే కాలేయ వ్యాధుల్లో పోస్ట్ డాక్టొరల్ ఫెలోషిప్, - తగిన చికిత్సలతో కాలేయం సురక్షితం





హైదరాబాద్, మేజర్ న్యూస్: వైద్య విద్య అంటే చాలా సుదీర్ఘకాలం పాటు సాగుతుంది. ఎంబీబీఎస్, హౌస్ సర్జన్సీ, ఎండీ, స్పెషలైజేషన్.. ఇలాంటివి ఎన్నో ఉంటాయి. తొలుత ఎంబీబీఎస్ సీటు సాధించడం దగ్గర నుంచి ఒక్కోటీ పూర్తిచేసుకుంటూ వెళ్లేసరికి చాలా సంవత్సరాలు పడుతుంది. కానీ, హైదరాబాద్ నగరానికి చెందిన డాక్టర్ దెందుకూరి కావ్య మాత్రం 31 సంవత్సరాల 9 నెలల వయసులోనే ఎంబీబీఎస్, ఎండీ, డీఎంలతో పాటు కాలేయ వ్యాధులు, కాలేయ మార్పిడి శస్త్రచికిత్సలలో పోస్ట్ డాక్టొరల్ ఫెలోషిప్ కూడా పూర్తిచేశారు. బహుశా భారతదేశంలోనే కాలేయ విభాగంలో ఇంత తక్కువ వయసులో ఇవన్నీ పూర్తి చేసిన తొలి మహిళ ఈమే. ఇందుకు గాను ఆమె ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ఎచీవర్గా గుర్తింపు పొందారు. కేవలం 5 రోజుల వయసున్న చిన్నారికి కాలేయమార్పిడి చేసి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్లో స్థానం సాధించిన ప్రొఫెసర్ మహ్మద్ రెలా వద్ద ఆమె పోస్ట్ డాక్టొరల్ చేయడం విశేషం. డాక్టర్ కావ్య ప్రస్తుతం నగరంలోని కామినేని ఆస్పత్రిలో కన్సల్టెంట్గా పనిచేస్తున్నారు. చిన్న వయసు నుంచే డాక్టర్ కావాలన్న ఆకాంక్ష ఉండేదని, జీవితంలో కొందరు పెద్దలు ప్రతి అడుగులోనూ తనకు అండగా ఉన్నారని ఆమె చెప్పారు.

చికిత్సతోనే చాలా కాలేయవ్యాధులు నయం

కాలేయవ్యాధుల ఉన్నవారిలో దాదాపు సగం మందికి దానికి చికిత్స ఉందన్న విషయం తెలియదు. ముందుగా లివర్ సిరోసిస్, లివర్ ఫెయిల్యూర్ లాంటివి ఉంటే కాలేయ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకోవాలి. కామినేని ఆస్పత్రిలో కాలేయమార్పిడి 95% విజయాల రేటుతో రోజూ జరుగుతోంది. మార్పిడి చేయించుకున్నవారు మారథాన్ రన్నర్లుగా కూడా ఉంటున్నారు. దాన్ని బట్టి ఆ మార్పిడి తర్వాత కూడా ఎంత సాధారణ జీవనం గడపొచ్చో అర్థమవుతుంది. ఇటీవలి కాలంలో ఫ్యాటీలివర్ కేసులు చాలా వస్తున్నాయి. ఎక్కువసేపు కదలకుండా కూర్చోవడం, గుమ్మం ముందుకే అన్నీ రావడం లాంటి వాటి వల్లే ఇది వస్తుంది. అందులో చాలా దశలుంటాయి. దానికి చికిత్స చేయకపోతే లివర్ ఫైబ్రోసిస్కు దారితీస్తుంది. దాన్నీ పట్టించుకోకపోతే లివర్ సిరోసిస్ వస్తుంది. గ్రేడ్ 4 ఫ్యాటీ లివర్ లేదా ఫైబ్రోసిస్ స్థాయిలో ఉన్నా కూడా చికిత్స చేసేందుకు అవకాశం ఉంది. మన శరీరంలో కాలేయం మాత్రమే తనంతట తానుగా మళ్లీ పెరగగలదు.

ప్రస్తుతం హెపటైటిస్ బి, సి లాంటి ప్రమాదకరమైన వైరస్లు కూడా ఉంటున్నాయి. వీటివల్ల లివర్ ఫెయిల్యూర్ నుంచి కాలేయ క్యాన్సర్లు కూడా వస్తున్నాయి. ఈ రెండింటినీ నివారించడానికి తగిన టీకాలు ఉన్నాయి కాబట్టి ముందుగానే టీకాలు తీసుకుని తమ, తమవారి ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకోవాలని డాక్టర్ కావ్య దెందుకూరి సూచించారు. ఎల్బీనగర్లోని కామినేని ఆస్పత్రిలో ప్రతిరోజూ తాను అందుబాటులో ఉంటానని, కాలేయానికి సంబంధించిన సమస్యలు ఉన్నవారు ఎవరైనా తనను సంప్రదించవచ్చని ఆమె చెప్పారు.

నేను ఈ రోజు ఈ స్థాయిలో ఉండటానికి మా కుటుంబం నుంచి అపారమైన మద్దతు ఉంది. ముఖ్యంగా. నాన్న డి. సరసురామ్, అమ్మ శ్రీలత, అన్న డి. శ్రీహర్ష, భర్త సుసర్ల కామేష్, కుమార్తె సుసర్ల అనిక, అమ్మమ్మ మహాకాళి సుశీలల మద్దతు, ఆశీస్సులే నన్ను ఇంతవరకు తీసుకొచ్చాయి అని డాక్టర్ కావ్య వివరించారు.

# మహిళా ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం..టాలెంట్‌స్ప్రింట్ న్యూ ప్రోగ్రామ్ విష్ ప్రారంభం

## - మూడో ఏడాది విద్యార్థుల కోసం ఆన్‌లైన్ ప్రోగ్రామ్ ఇది - 100 శాతం స్కాలర్‌షిప్

హైదరాబాద్, మేజర్ న్యూస్ :మహిళా ఇంజినీరింగ్ విద్యార్థుల సాధికారతే లక్ష్యంగా గ్లోబల్ ఎడ్‌టెక్ కంపెనీ అయిన టాలెంట్‌స్ప్రింట్ విష్ (విమెన్ ఇన్ సిలికాన్ హార్డ్‌వేర్) ప్రోగ్రామ్ ప్రారంభించింది. ఈ ప్రోగ్రామ్‌కు గూగుల్ సపోర్ట్ చేస్తుంది. దీని కింద మూడో ఏడాది మహిళా ఇంజనీరింగ్ విద్యార్థులకు 100 శాతం స్కాలర్‌షిప్, ఇంటర్న్‌షిప్ అందిస్తుంది. యాభై మంది విద్యార్థులకు అవకాశం ఉంటుంది. ఈ ప్రోగ్రామ్‌కు టాలెంట్‌స్ప్రింట్ ఉమెన్ ఇంజనీర్స్ (డబ్ల్యుఈ) ప్రోగ్రామ్ నుంచి ప్రేరణ పొందింది. డబ్ల్యుఈ 2019లో ప్రారంభమైంది. ఈ ప్రోగ్రామ్ 950 మంది మహిళా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ల జీవితాలను మార్చేసింది. వీరంతా ప్రపంచంలోని అగ్రశ్రేణి టెక్ కంపెనీలతో కెరీర్‌ను ప్రారంభించారు.విష్ ప్రోగ్రామ్ విద్యార్థులకు టెక్నాలజీ, సాఫ్ట్ స్కిల్స్, హార్డ్‌వేర్ పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఆన్‌లైన్ శిక్షణ అందిస్తుంది. విద్యార్థులు గూగుల్ సైట్లో బూట్ క్యాంప్ కూడా ఉంటుంది. ఇంటర్న్‌షిప్ కు యాక్సెస్ ఉంటుంది. అనుభవజ్ఞులైన టాలెంట్‌స్ప్రింట్ అధ్యాపకులు, గూగుల్ మార్గదర్శకత్వంలో ఈ యాభై మంది విద్యార్థులు నిపుణులుగా ఎదగడానికి సహాయపడుతుంది.

ఈ సందర్భంగా గూగుల్ వీపీ (టెక్నికల్) పార్థ రంగనాథన్ మాట్లాడుతూ టాలెంట్‌స్ప్రింట్ విష్ ప్రోగ్రామ్‌కు మద్దతు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. సెమీకండక్టర్, హార్డ్‌వేర్ పరిశ్రమలో అగ్రగామిగా నిలిచేందుకు మహిళలకు సాధికారత కల్పించడం ద్వారా గ్లోబల్ టెక్ వర్క్‌ఫోర్స్‌లో నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఇది వినియోగదారుల వైవిధ్యానికి అద్దం పట్టే వర్క్‌ఫోర్స్‌ను ప్రోత్సహిస్తుందన్నారు. సొంతంగా ఉండే సంస్కృతిని స్థాపించడం, అందరికీ సమాన అవకాశాలు కల్పించడంలో ఒక ముందడుగు అన్నారు.

ఈ సందర్భంగా టాలెంట్‌స్ప్రింట్ వ్యవస్థాపక సీఈవో, ఎండీ డాక్టర్ శాంతను పాల్ మాట్లాడుతూ డబ్ల్యుఈ, టెక్‌వైజ్ ప్రోగ్రామ్‌లకు గూగుల్ సపోర్ట్ తో పాటు, వైవిధ్యం, ఈక్విటీ, ఇన్‌క్లూజన్ (డీఈఐ) రంగంలో మరో కీలకమైన ప్రయత్నంగా విష్ ఉద్భవించిందని తెలిపారు. విష్ ప్రోగ్రామ్ అనేది సెమీకండక్టర్ పరిశ్రమ కోసం మహిళల క్లిష్టమైన టాలెంట్ పూల్‌ను స్థాపించడం ద్వారా హార్డ్‌వేర్ పరిశ్రమలోని అడ్డంకులను ఛేదించే లక్ష్యంతో ఉన్నామన్నారు. ప్రయోగాత్మక శిక్షణ, లెర్నింగ్‌తో మహిళలను సిలికాన్ హార్డ్‌వేర్ ఇంజనీరింగ్‌లో ముందంజలో ఉంచుతుందన్నారు. మరింత సమాచారం కోసం.. .. వెబ్‌సైట్‌ను సందర్శించండి. టాలెంట్‌స్ప్రింట్ గురించిటాలెంట్‌స్ప్రింట్ 2010లో స్థాపించబడింది. ఇది ఎన్ఎస్ఈ గ్రూప్‌లో ఒక భాగం. తమను తాము భవిష్యత్తులో ప్రూఫ్ చేసుకోవాలని కోరుకునే ఆధునిక నిపుణుల కోసం పరివర్తన బూట్‌క్యాంప్‌లు, అత్యాధునిక అభ్యాస కార్యక్రమాలు అందించే గ్లోబల్ ఎడ్టెక్ కంపెనీ. ఫ్యూచరిస్టిక్ ప్రోగ్రామ్‌లను రూపొందించడానికి, విశేషమైన ఫలితాలు రాబట్టడానికి అగ్రశ్రేణి విద్యా సంస్థలు, బిగ్‌టెక్ గ్లోబల్ కార్పొరేషన్‌లతో భాగస్వామ్యం ఉంది. పేటెంట్ పెండింగ్‌లో ఉన్న ఏఐ ఆధారిత ప్లాట్‌ఫారమ్ . ప్రపంచ-స్థాయి విద్యాపరమైన పరిశ్రమ ప్రముఖ అభ్యాసకుల అనుభవంతో కలుపుతుంది. కంపెనీ లెర్నర్ ఎంగేజ్‌మెంట్ రేట్లు, అధిక కస్టమర్ డిలైట్ స్కోర్‌లు దీనిని పరిశ్రమలో ప్రముఖంగా చేస్తాయి. మరింత సమాచారం కోసం, .. ని సందర్శించండి.

## ప్రజా సంక్షేమమే పరమావధి : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమమే పరమావధిగా నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటూ, వారి అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తున్నామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా పలు సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా వివిధ శుభకార్యాలకు రావాల్సిందిగా పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## ఓటింగ్ శాతన్ని పెంచడానికి కృషి చేయాలి : భవాని శంకర్




ఎల్బీనగర్,మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంపోందిందడానికి అందరు కృాఎషి చేయాలని స్పెషల్ ఆఫీసర్ భవాని శంకర్ పేర్కొన్నారు. మంగళవారం సరూర్ నగర్ లోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో స్వీప్ -2024 పేరుతో బీ ఎల్ ఓ, బీ ఎల్ ఓ సూపర్ వైజర్, మెప్మా సిబ్బధికి ఓటరు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు నమోదు చేసుకునేలా, అలాగే ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం అవగాహన ర్యాలీ ని నిర్వహించారు . ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ సూరజ్ కుమార్, డి ఆర్ డి ఓ అధికారి శ్రీలత, సరూర్ నగర్ మండలం తహసీల్దార్ వేణుగోపాల్, డి టీ. ఆదిత్య, ఆర్ ఐ యాదగిరి, రెవెన్యు సిబ్బంది పాల్గొన్నారు.

# లక్నారంలో ఘనంగా శ్రీ జగన్మాత గోవిందమాంబ మహాదేవి సమేత శ్రీ మద్విరాట్ జగద్గురు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి పంచదశ వార్షికోత్సవ వేడుకలు

## ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న కౌలె జగన్నాథం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃలక్నారంలోని శ్రీశ్రీశ్రీ జగన్మాత గోవిందమాంబ మహాదేవి సమేత శ్రీ మద్విరాట్ జగద్గురు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి పంచదశ వార్షిక పూజా లోక కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. భూమ సిద్దాంత బోధా రాజయోగ ఆశ్రమము కేంద్ర పీఠాధిపతి, అచల రుషి రామడుగు గురుబ్రహ్మ యోగీంద్ర గురు చక్రవర్తుల వారి ఆశీస్సులతో ఈనెల 4వ తేదీ సోమవారం సుప్రభాత సేవ, మంగళతోరం, బిందె తీర్ధం, శతాధిక కళాశాభిషేకము, రామడుగు గురుబ్రహ్మ యోగీంద్ర గురుచక్రవర్తుల వారి పాదుక పూజ కార్యక్రమం నిర్వహించారు. 5వ తేదీన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం పాల్గొని లోక కళ్యాణం కోసం నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అవంచ మురళీధరాచారి, పాధ్యక్షులు అవంచ దేవేంద్రాచారి, కార్యనిర్వహణాధికారి బోడ రమేష్, సలహాదారులు ఓర్పు నిరంజన్, రాయిపాకుల బాలస్వామి పాల్గొన్నారు.



# జలమండలి మహిళా ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం

## మెడికల్ క్యాంపును ప్రారంభించిన ఎండి సుదర్శన్ రెడ్డి





హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి)అంతర్జాతీయ మహిళా దినోత్సవ నేపథ్యంలో.. జలమండలి ఉద్యోగినులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రి, జలమండలి ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన ఈ మెడికల్ క్యాంప్ ను.. ఎండీ సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు.ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 3.30 గంటలకు ఈ శిబిరం జరిగింది. ఇందులో 140 మందికి పైగా మహిళా ఉద్యోగులు పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. వీరికి బీపీ, షుగర్, ఈసీజీ, ఎముక, కంటి చూపు, దంత తదితర పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కిమ్స్ ఆసుపత్రి వైద్యుడు డా.శశిధర్ రెడ్డి, క్యాంపు కో ఆర్డినేటర్ సురేష్, బోర్డు మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# భూదేవి నగర్ స్టేషన్‌లో ఎంఎంటీఎస్ రైలుకు ఘన స్వాగతం



అల్వాల్ మేజర్ న్యూస్ అల్వాల్: భూదేవి నగర్ స్టేషన్లో ఎంఎంటీఎస్ రైలుకు అల్వాల్ సర్కిల్ బిజెపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఘట్కేసర్ నుండి లింగంపల్లి వరకు వెళు తున్న ఎంఎంటీఎస్ రైలును భూదేవి నగర్ రైల్వే స్టేషన్ లో ఆపి ఘనంగా స్వాగతించి బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సంద ర్భంగా నాయకులు మాట్లాడుతూ..నగర ప్రజలకు ఎం ఎం టి ఎస్ రైళ్లను అందుబాటులోకి తీసుకు వచ్చిన ఘనత బిజెపి ప్రభుత్వానిది , ప్రధాన నరేంద్ర మోడీ దే అన్నారు. దీని ద్వారా వివిధ ప్రాంతాలకు ప్రయా ణించే ఐటీ ఉద్యోగులకు మరింత వెసలు బాటు ఉంటుందన్నారు. ప్రయా ణికుల రద్దీని ఎంఎంటీ ఎస్ కొంత వరకు తగ్గి స్తుందని తెలిపారు.ఈ ఎంఎంటీఎస్ ఘట్కేసర్ నుంచి లింగంపల్లి వరకు (వయా మౌలాలి సనత్ నగర్ మీదుగా) ప్రయాణి కులకు అందు బాటులోకి రానున్నదని రైల్వే అధికా రులు తెలిపారు. ఈ కార్య క్రమంలో నాయకులు మల్లికార్జున గౌడ్, దండు గుల వెంకటేష్, నిమ్మ కృా ఎష్ణారెడ్డి, మాణిక్య రెడ్డి, వినయ్, శంకర్, రవి కిర ణ్, సురేందర్ రెడ్డి, దేవేం దర్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# మహిళా భాగస్వామ్యంతోనే భారతదేశం అభివృద్ధి చెందుతుంది : ఎమ్మెల్యే వివేకానంద





కొంపల్లి మేజర్ న్యూస్ : నేటి సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని, రాణించాలని మహిళ భాగస్వామ్యం ఉన్న దేశాలే వేగంగా అభివృాఎద్ధి చెందాయని ఎమ్మెల్యే వివేకానంద పేర్కొన్నారు. మంగళవారం కొంపల్లి మున్సిపాలిటీ సాయి కృాఎప అపార్ట్మెంట్స్ లో నాలుగో డివిజన్ కౌన్సిలర్ మాడం శెట్టి సువర్ణ కృాఎష్ణ సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ మహిళలు లేనిదే మానవ మనుగడ లేదు, ఉనికి లేదు. తల్లిదండ్రులు బాలికలను చదివించి వారిని ప్రయోజకులు చేసినప్పుడే వారి తరతరాలు ఎంతో అభివృాఎద్ధి చెందుతాయన్నారు. ఇంట్లో మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లలను పెంచినట్లయితే ఆ ప్రాంతం వేగంగా అభివృాఎద్ధి చెందుతుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కేపీ వివేకానందను కార్యక్రమ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం వైద్య, విద్య, న్యాయ, రాజకీయ రంగాలలో విశేషంగా రాణిస్తున్న మహిళలను ఎమ్మెల్యే కేపీ.వివేకానందను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా కౌన్సిలర్లు శ్రీవిద్య, సరిత, కో ఆప్షన్ సభ్యులు మంగమ్మ, బిఆర్ఎస్ మహిళా నాయకురాలు సంగీతా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, కౌన్సిలర్లు సన్న రవి, కొంపల్లి బిఆర్ఎస్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు కృాఎష్ణ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే



కాప్రా, మేజర్ న్యూస్.. ఖైరతాబాద్ లోని జలమండలి కార్యాలయంలో జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి ని మంగళవారం ఉప్పల్ నియోజకవర్గం లో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించాల్సిందిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. ఈ సందర్భంగా రానున్న వేసవిని దృాఎష్టిలో పెట్టుకొని ఉప్పల్ నియోజకవర్గం లో నీటి సమస్య రాకుండా చూడాలని ప్రతి డివిజన్ కు కోటి రూపాయలు మంజూరు చేసి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు సంబంధించిన అన్ని విషయాల ను వారు చర్చించారు. దీనికి సానుకూలంగా స్పందించి ఎండి సమస్యల పరిష్కారానికి కృాఎషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి, బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, ప్రభుదాస్గ్రేటర్ పార్టీ నాయకుడు సాయిజన్ శేఖర్, జల మండలి అధికారులు, పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

## నల్లగండ్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు హెల్మెట్‌లను పంపిణీ చేసిన జగదీశ్వర్ గౌడ్



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : భారత్ దేశంలో ప్రతి ఏటా ఆక్సిడెంట్ లో సుమారు 2లక్షల మంది చిన్నారులు మృాఎతి చెందడం చాలా బాధాకరమని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.చిన్నారుల రక్షణకు ది ఇండియన్ హెడ్ ఇంజురీ ఫౌండేషన్ మరియు హీరో మోటో కార్పొరేషన్ సంయుక్తంగా,ఎస్.సేవ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో హెల్మెట్ పంపిణీ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.దేశ భవిష్యత్తు మన చిన్నారుల చేతుల్లోనే ఉందని,ప్రతి తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలకు కూడా హెల్మెట్ ధరించాలని,ట్రాఫిక్ నిబంధనలు మనమే పిల్లలకు నేర్పాలని,మోటర్ బైక్,సైకిల్ నడిపేటవుడు పెద్దవాళ్లు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని తల్లిదండ్రులను కోరారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల లోని ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 120మంది విద్యార్థులకు వారి రక్షణకు ఎస్ సేవ ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని హెల్మెట్లను వి.జగదీశ్వర్ గౌడ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదంలో ఏటా 2లక్షల మంది చిన్నారులు తమ ప్రాణాలను కోల్పోతున్నారని,కొంత మేర ఇలాంటి ప్రమాదాలను అరికట్టేందుకు తమ వంతు బాధ్యతగా ఎస్ ఫౌండేషన్ వారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 50వేల హెల్మెట్లను పంపిణీ చేసేందుకు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందని నిర్వాహకులను అభినందించారు..ఈ కార్యక్రమంలో ఎస్ సేవ ఫౌండేషన్ నిర్వాహకులు బేగ్,,మోసిన్ ,ప్రధాన ఉపాధ్యాయులు మహీందర్ రెడ్డి ,రవీందర్ రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వేసవిలో కూడా నీటి ఎద్దడికి ఆస్కారం లేని ఏర్పాట్లు

## అధికారులకు శాసన సభ్యులు పద్మారావు గౌడ్ ఆదేశం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: రానున్న వేసవి రోజుల్లో కూడా సికింద్రాబాద్ అసెంబ్లీ నియోకవర్గం పరిధిలో మంచి నీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సికింద్రాబాద్ శాసనసభ్యుడు తీగుల్ల పద్మారావు అధికారులను ఆదేశించారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో నీటి సరఫరా తీరుతెన్నులు, వేసవి కార్యాచరణపై మంగళవారం సీతాఫలమండిలోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో పద్మారావు గౌడ్ ఓ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సికింద్రాబాద్ పరిధిలో రోజుకు 25.50 ఎంజీడీల మేరకు మంచి నీటి సరఫరా జరిగేలా తాము ఏర్పాట్లు జరిపామని, వేసవి రోజుల్లో కూడా సరఫరాలో లోటు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా అడ్డగుట్ట, మెట్టుగూడ, తార్నాక, సీతాఫలమండి, బౌద్ధనగర్ డివిజన్లలో కలిసి సుమారుగా 195 పవర్ బోర్లను తాము ఏర్పాటు చేశామని అవి పని చేసి ప్రజలకు అందుబాటులో నిలిచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. డీజీఎంపై కృష్ణ మాట్లాడుతూ సికింద్రాబాద్ పరిధిలో సరఫరలో ఏ ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు పాటిస్తున్నామని పేర్కొన్నారు. మేనేజర్లు అన్విత్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

www.suryaa.com

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు

సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# మీఅందరి మద్దతుతోనే అఖండ విజయం సాధ్యమైంది : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద







జీడిమెట్ల మేజర్ న్యూస్ : మీరందరి మద్దతుతోనే ఇంతటి అఖండ విజయం సాధ్యమైందని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పేర్కొన్నారు. మంగళవారం 132–జీడిమెట్ల డివిజన్ దుర్గా ఎస్టేట్ దుర్గా దేవాలయం (మూడు గుళ్ల) వద్ద ధూప దీప నైవేద్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ 6500 మంది అర్చకులకు దూపా దీప నైవేద్యల కోసం పదివేల రూపాయలు అందించిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. ఆ భగవంతుడు కృాఎప, మీ అందరి ఆశీస్సుల వల్లే చరిత్రలో మిగిలిపోయే విధంగా 85576 ఓట్ల మెజార్టీతో గెలిచానని, ఆ విజయంలో భాగస్వాములైన మీరందరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో 132 డివిజన్ బిఆర్ఎస్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, గుమ్మడి మధుసూదన్ రాజు, కాలే నాగేష్, బాల మల్లేష్ , సమ్మయ్య నేత, నరేందర్ రెడ్డి, ఎల్లా గౌడ్, గణేష్, ధూప దీప నైవేద్య సంఘం రాష్ట్ర కన్వీనర్, జిహెచ్ఎంసి అధ్యక్షులు శ్రీరంగం గోపి కృాఎష్ణమాచార్యులు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఆర్బీ రఘునాథ ఆచార్యులు, జిహెచ్ఎంసి ఉపాధ్యక్షులు చందు స్వామి, కరుణాకర శర్మ, రివుంజయ శర్మ, ప్రవీణ్ పంతులు తదితరులు పాల్గొన్నారు.

# డా. శివ ప్రసాద్‌కు ఈల పాట రఘురామయ్య పురస్కారం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅతి పురాతనమైన కళా ప్రక్రియ ఈట పాటకు ప్రాచుర్యం కల్పించి ఉగ్రూత లూగించిన తొలి కళాకారుడు రఘురామయ్య అని తెలంగాణ తొలి సభాపతి, ఎమ్మెల్సీ సిరికొండ మదుసూదనాచారి అన్నారు. మంగళవారం కుందన్‌బాగ్‌లో ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో ఈల పాట రఘురామయ్య 123వ జయంతి పురస్కారం ఈ తరం ఈట పాట ప్రముఖ గాయకుడు, విజిల్ విజార్డ్ కె. శివప్రసాద్‌కు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మధుసూదనాచారి ప్రసంగిస్తు ఈట పాట చాలా కష్టతరమైన ప్రిక్రియ అన్నారు. నిరంతర సాదన చేస్తే తప్ప రాణించడం కష్టతరం అన్నారు. రఘురామయ్య గొప్ప రంగస్థల సినీ నటుడే కాదు గొప్ప సంగీతజ్ఞుడు అంటూ సుదీర్ఘరాగాలాపనలో ఆయనకు ఆయనే సాటి అంటూ ప్రస్తుతించారు. ఆయన వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న ఈతరం ఈట పాట గాయకుడు శివప్రసాద్‌కు రఘురామయ్య పురస్కారం అందజేయడం అత్యంత సముచిత నిర్ణయం అంటూ ఆకృతి సుధాకర్‌ను ప్రశంసించారు. విశిష్ట అతిధిగా విచ్చేసిన కేంద్ర మాజీ సమాచార శాఖ కమీ

షనర్ డా. మాడ భూషి శ్రీధర్ మాట్లాడుతూ శతాబ్దం పైగా దాటిన గొప్ప కళాకారులను గుర్తు పెట్టుకొని సభ నిర్వహించి ఆయన చూపిన మార్గంలో పయనిస్తున్న ఈ తరం కళాకారులను అవార్డు రూపంలో సన్మానించడం మంచి సంప్రదాయం అన్నారు. విఖ్యాత రంగస్థల నటులు, ఎపి సంగీత నాటక అకాడమీ మాజీ అధ్యక్షుడు గుమ్మడి గోపాలక్రిష్ణ ప్రసంగిస్తు పద్యాలాపనలో తమతొలి గురువు రఘురామయ్య అంటూ ఆయన్ను స్ఫూర్తిగా తీసుకొని ఈల పాట శివప్రసాద్ విశేషంగా దేవ విదేశాల్లో ప్రదర్శనలు ఇచ్చి రాణించడం సంతోషంగా ఉందన్నారు. ఈల పాట శివప్రసాద్ స్పందన ప్రసంగంలో తొలిసారి గుంటూరు లో కోన ప్రభాకర్‌రావు ద్వారా రఘురామయ్యను కలుసుకొని ఆయన ముందు పాడి బహుమతి తీసుకోవడం ఎప్పటికి మర్చి పోలేనని, నేడు మహానుభావుడి పురస్కారం అందుకున్న నేను దన్యున్ని అన్నారు. ప్రేక్షకుల కోరికపై కొన్ని భక్తి గీతాలు ఈలతో పాడి వినిపించి ఆలరించారు. ఆకృతి సుదాకర్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో డా. మల్లికార్జున్, ఎల్వీకుమార్, సుధాకర్ ఓరుగంటి, వాసవి ఈశ్వర్, పార్థసారథి తదితరులులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ఆర్థిక శాఖ డివిజనల్ అకౌంట్స్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ డివిజనల్ అక్కౌంట్స్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో నాంపల్లి గృహ కల్పలోని టి.జి.ఓ. భవన్‌లో మంగ ళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా టి.జి.ఓ. మహిళా ప్రతినిధి దీపారెడ్డి, ,ఏ.పి.ఏ.ఓ. సుమతి రేఖలు పాల్గొని జ్యోతిప్రజ్వలన గావించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా టి.జి.ఓ.అధికారిణులు కేక్‌నుకట్‌చేసి,అనంతరం ఆట,పాటలతో ఎంతో ఆనందోత్సవంతో వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ డిప్యూటీ సెక్రెటరి పి. గీతా, ముఖ్య అతిథిగా విచ్చేశారు.వర్క్స్ అండ్ అక్కౌంట్స్ జాయింట్ డైరెక్టర్లు శైలజా రాణి,రజినీ,దీపారెడ్డి,సుమతిరేఖ,నీరజ తదితరులు ప్రత్యేకంగా ఆట,పాటల్లో గెలుపొందిన ఆర్థిక శాఖ అధికారులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి డి.ఏ.ఓ.ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొయునుద్దీన్ అధ్యక్షత వహించగా, అసోసియేట్ ప్రెసిడెంట్ పుష్పలత,రాష్ట్ర కార్యదర్శి రాధా రమణారెడ్డి, కోశాధికారి హషమ్ ఉషా,అనురాధ, రమణి,సునీత, చంద్రకళ,వీణ, శీరీష, పరమేశ్వర్‌రెడ్డితోపాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

### సిసిఎస్‌లో ఏసిపిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన కె.ఎం. కిరణ్‌కుమార్‌ను సత్కరించిన ఎడిటర్ కేమోజు శ్రీనివాస్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃబోధన్ డివిజన్ ఏ.సి.పి.గా విధులు నిర్వహిస్తూ ఎన్నికల కమీషన్ ఆదేశాలమేరకు హైదరాబాద్ పోలీస్ కమీషనరేట్‌లోని సి.సి.ఎస్. విభాగంకు బదిలీపై వచ్చి,పదవీ బాధ్యతలు స్వీకరించిన కె.ఎం.కిరణ్‌కుమార్‌ను, పోలీస్ నిఘా దినపత్రిక ఏడిటర్ కేమోజు శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కె.ఎం. కిరణ్‌కుమార్‌నుకల్సి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేకంగా శుభకాంక్షలు తెలియజేశారు. ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్‌నుకల్సి అభినందించిన వారిలో అసిస్టెంట్ ఏడిటర్ రాంమోహన్, సలహాదారులు ప్రభాకర్ చారిలు ఉన్నారు.

### వాటర్ స్పోర్ట్స్ అకాడమీలో 5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం-ఎస్.సంధ్యారాణి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః2024–25 విద్యా సంవత్సరానికిగాను బోయిన్‌పల్లిలోని వాటర్ స్పోర్ట్స్ అకాడమీలో 5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తునట్లు హైదరాబాద్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఎస్. సంధ్యారాణి ఓ ప్రకటనలో తెలిపారు. ఐదవ తరగతిలో ప్రవేశానికి బాల,బాలికల ఏత్తు,బరువు స్టాండింగ్ బ్రాడ్ జంప్,వర్టికల్ జంప్,మెడిసిన్ బాల్ త్రో 30 మీటర్లు, ఫ్లయింగ్ స్టార్ట్ ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ 800 మీటర్ల పరుగు పందెం పోటీలు నిర్వహించబడుతుందని, ప్రతిభా ఆధారంగా పది మంది బాలికలకు,పది మంది బాలురులను ఏంపిక చేయడం జరుగుతుందన్నారు. స్పోర్ట్స్ పాఠశాలలో బాల,బాలికలకు ప్రత్యేకమైన ఆహారం,స్పోర్ట్స్ దుస్తులు,షూస్ ఇవ్వబడునని,ఆసక్తి కలిగిన గిరిజన విద్యార్థులు ఉత్తీర్ణులై ఐదవ తరగతి చదువుతున్న బాల,బాలికలు రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, బోనఫైడ్,ఆధార్ జిరాక్స్ సర్టిఫికేట్లతో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం,నాలుగో అంతస్తు, జిల్లా కలెక్టర్ కాంప్లెక్స్,లక్డికాపూల్,హైదరాబాద నందరు నిర్ణీత సమయంలో దరఖాస్తు చేసుకోవాలని ఇతర వివరాలకు ఫోన్ 8374909268,9553554455 అనే నెంబర్‌ను సంప్రదించాలని ఆమె కోరారు.

### ఏప్రిల్,12వ తేదిన కురుక్షేత్రం ధామంలో శ్రీమద్ భగవద్గీత (జ్ఞాన్)అన్నదాన సమితి భవన భూమి పూజ కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃహర్యానా రాష్ట్రంలోగల కురుక్షేత్రం మోక్ష ధామంలో రెండువేలకుపైగా గజాల విస్తీర్ణంలో శ్రీమద్ భగవద్గీత అన్నదాన సమితి భవన నిర్మాణం ఏప్రిల్,12వ తేదిన ఉదయం 7.35 గంటలకు భూమి పూజా కార్యక్రమాన్ని శ్రీగీతా భవన్ ఆధ్వర్యంలో పెద్ద ఏత్తున నిర్వహిస్తున్నట్లు గీతాచార్య శ్రీతాడూరి విశ్వేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు కోటిన్నర వ్యయంతో ఆధునీక హంగులతో నిత్యా అన్నదాన భవనంతోపాటు కురుక్షేత్రం ధామ్‌ను సందర్శించేందుకు వచ్చే తెలంగాణ రాష్ట్రానికి చెందిన కృష్ణ భక్తులు అక్కడ నివసించేందుకు ప్రత్యేకంగా గదులుకూడ నిర్మిస్తున్నట్లు,ఏప్రిల్,12వ తేదిన భవన నిర్మాణానికి శంకుస్థాపన పూజా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు శ్రీతాడూరి విశ్వేశ్వర్ "మేజర్‌న్యూస్"కు తెలిపారు. ఈ భవన నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని,అందుకు ఫోన్ 9290444203 అనే నెంబర్‌ను సంప్రదించాలని శ్రీతాడూరి విశ్వేశ్వర్ కోరారు.

# ఈ నెల 10న ఉచిత వైద్య శిబిరం

మణికొండ, మేజర్ న్యూస్ (మార్చి 5): శివహం ఆర్ట్స్ గ్రూప్ వారి ఆద్వర్యంలో శివరాత్రి సందర్భంగా ఈ నెల 8,9,10 తేదిలలో మణికొండ మున్సిపల్‌లోని శ్రీరామ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్ నందు ఆర్ట్ ఎగ్జిబిషన్ సందర్భంగా 10వ తేది ఉదయం 10 నుండి 1వరకు ఉచిత వైద్య శిభిరం ఏర్పాటుచేస్తున్నామని హెల్త్ క్యాంపు బృందం ఆర్గనైజర్ బి. శివరామ కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక విభాగాలకు చెందిన డాక్టర్లు వస్తారని ప్రతి పేదవారు వచ్చి వైద్య సేవలను వినియోగించుకొవాలని అన్నారు. ఉచితంగా మందులు కూడా ఇస్తామని అన్నారు.